# ప్రజా గొంతుక

తెలుగు డిజిటల్ పత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



విలేకర్లు కావలెను

ప్రజా గొంతుక

దిన పత్రిక & చానల్‌లో తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాలకు స్టాప్ రిపోర్టర్లు మరియు అన్ని నియోజకవర్గలలో,మండలలో రిపోర్టర్లు కావలెను.

అసక్తి కలిగిన యువతి యువకులకు అవకాశం కలదు.

సంప్రదించండి 9948686969



తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంచిక :450 (కాంప్లిమెంటరీ కాపీ) పేజీలు : 12 శుక్రవారం 20 సెప్టెంబర్ 2024

Digital Edition


# స్కిల్ యూనివర్సిటీకి రూ.100 కోట్ల నిధులు

**ప్రజా గొంతుక డెస్క్**

ముచ్చర్లలో తెలంగాణ సర్కారు ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేస్తున్న యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీకి సంబంధించి సీఎం రేవంత్ రెడ్డి కీలక నిర్ణయం తీసుకున్నారు. స్కిల్స్ యూనివర్సిటీ నిర్వహణ కోసం రాష్ట్ర ప్రభుత్వం తరఫున రూ. 100 కోట్ల నిధులు కేటాయిస్తున్నట్లు ప్రకటించారు. సచివాలయంలో సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ బోర్డు సమావేశం రంగారెడ్డి జిల్లా ముచ్చర్లలో తెలంగాణ సర్కారు ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేస్తున్న యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీకి సంబంధించి సీఎం రేవంత్ రెడ్డి కీలక నిర్ణయం తీసుకున్నారు. స్కిల్ యూనివర్సిటీ నిర్వహణ కోసం రాష్ట్ర ప్రభుత్వం తరఫున రూ. 100 కోట్ల నిధులు కేటాయిస్తున్నట్లు ప్రకటించారు. సచివాలయంలో సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ బోర్డు సమావేశం గురువారం జరిగిం సమావేశంలో యూనివర్సిటీ చైర్మన్ ఆనంద్ మహీంద్రా, మంత్రి శ్రీధర్ బాబు, కో–చైర్మన్ శ్రీనిరాజు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, వివిధ రంగాల పారిశ్రామికవేత్తలు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు. తెలంగాణ యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీకి సంబంధించిన కీలక అంశాలను పారిశ్రామికవేత్తలకు అధికారులు వివరించారు. ఈ సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. స్కిల్స్ యూనివర్సిటీ పూర్తి స్థాయి నిర్వహణ కోసం కార్పస్తెలంగాణ యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీకి సంబంధించిన కీలక అంశాలను పారిశ్రామికవేత్తలకు అధికారులు వివరించారు. ఈ సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. స్కిల్స్ యూనివర్సిటీ పూర్తి స్థాయి నిర్వహణ కోసం కార్పస్ ఫండ్ ఏర్పాటుకు కార్పొరేట్లు ముందుకు రావాలని ఆయన కోరారు. ప్రతి ఒక్కరూ తమకు తోచిన విధంగా యూనివర్సిటీకి సహాయం అందించాలని పిలుపునిచ్చారు. తెలంగాణ నుంచి ప్రపంచ స్థాయిలో నైపుణ్యాలు కలిగిన యువతను అందించాలన్న తన ఆలోచనను వివరించారు.సీఎం రేవంత్ రెడ్డి ప్రతిపాదనను తెలంగాణ యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ చైర్మన్ ఆనంద్ మహీంద్రా స్వాగతించారు. తెలంగాణ యువతకు నైపుణ్యాలు అందించాలన్న ఈ మహత్తర ఆలోచనను నేరవేర్చడంలో భాగస్వామ్యం అవ్వడం గర్వంగా ఉంది అన్నారు. అలాగే, సీఎం రేవంత్ రెడ్డి గొప్ప విజన్ ఉన్న నాయకుడని కొనియాడారు. ఆయన విజన్ను నమ్మి, యూనివర్సిటీ బోర్డు చైర్మన్ పదవిని సంతోషంగా స్వీకరించాను అన్ని తెలిపారు. ఈ సమావేశంలో ఈ ఏడాదిలో ప్రారంభించనున్న పలు కోర్సుల వివరాలను పారిశ్రామికవేత్తలకు వివరించారు. ఈ సమావేశంలో పాల్గొన్న పరిశ్రమ ప్రతినిధులు యూనివర్సిటీ అభివృద్ధి పట్ల పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు.



# కొరియోగ్రాఫర్ జానీ మాస్టర్ అరెస్ట్

**ప్రజా గొంతుక డెస్క్**

కొరియోగ్రాఫర్ జానీ మాస్టర్ అలియాస్ షేక్ జానీబాషాను పోలీసులు అరెస్ట్ చేశారు. సైబరాబాద్ ఎస్ వోటీ పోలీసు బృందం గోవాలోని లాడ్జిలో అతడిని అదుపులోకి తీసుకుంది. అక్కడి కోర్టులో హాజరు పరిచి నగరానికి తీసుకొస్తున్నారు. నేరుగా ఉప్పరపల్లి కోర్టులో జానీ మాస్టర్ను హాజరుపరిచే అవకాశముంది.తనపై పలుమార్లు అత్యాచారం చేశాడంటూ ఓ మహిళా అసిస్టెంట్ కొరియోగ్రాఫర్ (21) ఇచ్చిన ఫిర్యాదు మేరకు నార్సింగి పోలీస్ స్టేషన్లో ఆదివారం కేసు నమోదైంది. బాధితురాలు రాయదుర్గం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా.. జీరో ఎఫ్ఎఆర్ నమోదు చేసి నార్సింగికి బదిలీ చేశారు. అతడిపై పోక్సో యాక్ట్ కింద కేసు నమోదు చేశారు. పోలీసులు దర్యాప్తు చేపట్టి జానీ మాస్టర్ను అరెస్ట్ చేశారు.



# రైతులకు కాంగ్రెస్ ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలి



**ప్రజా గొంతుక డెస్క్**

రుణమాఫీ కోసం పోరాడుతున్న రైతులను అరెస్టు చేయడం దారుణమని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ తెలిపారు. ఈ మేరకు ఆయన 'ఎక్స్'లో పోస్టు చేశారు. రైతులకు కాంగ్రెస్ ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. చలో ప్రజాభవన్కు పిలుపునిచ్చిన వారి అరెస్టును ఖండిస్తున్నామన్నారు. రైతులు, సంఘాల నేతలను పోలీసు స్టేషన్లలో నిర్బంధించడం దారుణమని చెప్పారు. అక్రమంగా నిర్బంధించిన అన్నదాతలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఒకేసారి రూ.2 లక్షల రుణమాఫీ హామీ ఇచ్చి మోసం చేసినందునే ఆందోళన చేస్తున్నార... పేర్కొన్నారు. రైతుల సంఘటిత శక్తి ముందు ప్రభుత్వం తలవంచక తప్పదని కేటీఆర్ తెలిపారు.

# సి.బి.ఐ విచారణ జరపాలి



**ప్రజా గొంతుక డెస్క్**

హిందువుల మనోభావాలు దెబ్బతీసేలా తిరుమల తిరుపతి దేవస్థానం వేదికగా వైసీపీ టీడీపీలు రాజకీయాలు చేస్తున్నాయని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు వైయస్ షర్మిల ఆరోపించారు. తిరుపతి లడ్డులో వాడే నెయ్యి అంశంలో పరస్పర విరుద్ధ ఆరోపణలు వస్తున్న నేపథ్యంలో సిబిడితో తక్షణం దర్యాప్తు చేయించాలని ఆమె ఎక్స్ వేదికగా గురువారం డిమాండ్ చేశారు.సిఎం హెూదాలో లడ్డూ ప్రసాదంలో నెయ్యికి బదులు జంతువుల నూనెలు వాడారంటూ చంద్రబాబు నాయుడు చేసిన వ్యాఖ్యలు తిరుమల పవిత్రతకు, ప్రతిష్టకు భగం కలిగించేలా ఉన్నాయన్నారు. కోట్లాదిమంది హిందువుల ఆరాధ్య దైవం వేంకటేశుడికే మచ్చ తెచ్చేలా ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. మీ ఆరోపణల్లో రాజకీయ కోణం లేకుంటే, సెంటిమెంట్ మీద రాజకీయం చేసే ఉద్దేశ్యమే మీకు లేకుంటే, నెయ్యికి బదులు జంతువుల నూనెలు నిజంగా వాడి ఉంటే, తక్షణం ఉన్నత స్థాయి కమిటీ వేయాలని సీఎం చంద్రబాబు నాయుడు ను ఆమె డిమాండ్ చేశారు. లేదా సి.బి.ఐ తో విచారణ జరిపించాలన్నారు. మహా పాపానికి,ఘోర అపచారానికి పాల్పడిన నీచులెవరో తేల్చాల్సిందే అన్నారు. మీ వ్యాఖ్యలపై కట్టుబడి ఉండాలని, నిజాలు నిగ్గు తేల్చాలని కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేస్తోందన్నారు.

# పవన్ కళ్యాణ్ ను కలిసిన బాలినేని శ్రీనివాసరెడ్డి

జనసేన అధినేత పవన్ కళ్యాణ్ మాజీమంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి భేటీ ముగిసింది. దాదాపు గంటకు పైగా వీరిద్దరూ చర్చించారు. పవన్తో భేటీ అనంతరం మాజీమంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి మాట్లాడారు. జనసేన అధినేత, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ను కలిశానని.. పవన్ కళ్యాణ్ తనను పార్టీలోకి ఆహ్వానించారని తెలిపారు. త్వరలో మంచిరోజు చూసి పార్టీలో చేరతాను.. ఒంగోలులోనే పవన్ కళ్యాణ్ సమక్షంలో పార్టీలో చేరుతానని చెప్పారు. ఒంగోలులో తనతో పాటు పలువురు నేతలు జనసేనలో చేరతారన్నారు. వైఎస్ ఆశీర్వాదంతో రాజకీయాల్లోకి వచ్చానని.. వైఎస్ఆర్ మరణానంతరం మంత్రి పదవిని వదిలి జగన్ వెంట నడిచానని బాలినేని అన్నారు. రాజకీయ భిక్ష పెట్టిన వైఎస్ కుటుంబానికి అండగా ఉండటం కోసమే రాజీనామా చేసి వైసీపీలోకి వచ్చానని చెప్పారు.తనతో పాటు 17 మంది రాజీనామాలు చేసి జగన్ వెంట నడిచారు.. అందరూ రాజీనామాలు చేసి అధికార పక్షాన్ని వదిలి ప్రతిపక్షంలోకి



వచ్చామని పేర్కొన్నారు.

## దశదిన కార్యక్రమంలో పాల్గొన్న డాక్టర్ తెల్లం



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం క్షత్రియ కళ్యాణ మండపం నందు కీ,,శే శ్రీమతి పసుపుల ఉమాదేవి దశదిన కార్యక్రమంలో పాల్గొని పూలమాల వేసి నివాళులర్పించిన భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావుఈ కార్యక్రమంలో సీనియర్ అడ్వకేట్ తాండ్ర రమణ, తాళ్లపూడి రాము తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా భవన్ ముట్టడి నేపథ్యంలో బిఆర్ఎస్ పార్టీ నాయకుల ముందస్తు అరెస్ట్

(ప్రజా గొంతుక న్యూస్)సెప్టెంబర్19 : షేక్ షాకీర్: హాలియా



ప్రజా భవన్ ముట్టడి నేపథ్యంలో (19-9-2024) తెల్లవారుజామున బిఆర్ఎస్ పార్టీ నాయకుల ముందస్తు అరెస్టులు, అరెస్ట్ అయిన వారిలో తెలంగాణ మలిదశ ఉద్యమకారులు హాలియా మున్సిపల్ బిఆర్ఎస్ పార్టీ కౌన్సిల్ ఫ్లోర్ లీడర్ వర్ర వెంకటరెడ్డి,హాలియా మున్సిపల్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు వడ్డే సతీష్ రెడ్డి,మాజీ మార్కెట్ డైరెక్టర్ సురభి రాంబాబు ,మరియు హాలియా మున్సిపల్ యూత్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పగడోజు సైదాచారి

## శ్రీ కల్కి మానవ సేవా సమితి ఆధ్వర్యంలో పౌర్ణమి అన్నదాన కార్యక్రమం..

ప్రజాగొంతుక ప్రతినిధి(కరుణాకర్ )కామారెడ్డి. సెప్టెంబర్ 19.24



స్వర్ణయుగ శ్రీ పరంజ్యోతి కల్కి భగవతి భగవాన్ దేవాలయం ఆధ్వర్యంలో ప్రతి నెల పౌర్ణమి సందర్భంగా నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమంలో భాగంగా నేడు పాత బస్టాండ్ లో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆలయ సేవకులు ఎర్రం చంద్రశేఖర్ మాట్లాడుతూ 6 నెలల నుండి పౌర్ణమి అన్నదాన కార్యక్రమాన్ని కామారెడ్డి జిల్లా కేంద్రంలోని వివిధ ప్రాంతాలలో నిర్వహించడం జరుగుతుందని పౌర్ణమి అన్నదానం వలన వంశాభివృద్ధి జరుగుతుందని కుటుంబానికి మంచి జరుగుతుందని ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని నేటి అన్నదానానికి సహకరించిన వారందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు ప్రతి పౌర్ణమికి 251 చెల్లించి ఈ అన్నదాన కార్యక్రమంలో పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమానికి సహకరించేవారు 98496 01438 నెంబర్ కి సంప్రదించాలని అన్నారు.400 మందికి అన్నదానాన్ని నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ బాలు, కామారెడ్డి రక్తదాతల సమూహ ప్రధాన కార్యదర్శి గంప ప్రసాద్,సిద్ధంశెట్టి శ్రీనివాస్,దోమకొండ శ్రీనివాస్,పంపరి లక్ష్మణ్,మామిడి రాకేష్,కొడిషాల గంగాధర్,రాజేశం,పాల్గొన్నారు

## వెళ్లి రావయ్యా విజయ గణపతి



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ చర్ల మండలం

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం లోని ముత్యాలమ్మ గుడి వద్ద వెలిసిన విజయ గణపతి శోభాయాత్ర గురువారం మండల పురవీధుల్లో అ త్యంత వైభవంగా మేళ తాళాల మధ్య బేతాళ వేషాలతో కోలాటాల కోలాహలం నడుమ గ్రామస్తులను భక్తులను కనువిందు పరుస్తూ అత్యంత వైభవంగా సం స్కృతి సంప్రదాయాలు ఉట్టిపడే విధంగా ఉత్సవ కమిటీ సభ్యులు నిర్వ హించారు. ఈ శోభాయాత్రలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా వారు తగు జాగ్రత్తలు తీసుకున్నారు. మేళతాళాలతో, కోలాటాల నడుమ ఈ శోభాయాత్ర అత్యంత కనువిందుగా జరిగింది. ముత్యాలమ్మ గుడి వద్ద మొదలైన ఈ శోభాయాత్ర బస్టాండ్ సెంటర్ పాత చర్ల పోలీస్ స్టేషన్ సెంటర్ అంబేద్కర్ సెంటర్ రైస్ పేట మీదుగా తాలిపేరు వద్ద నిమజ్జనంతో విజయ గణపతి కి వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో విజయగణపతి ఉత్సవ కమిటీ కమిటీ సభ్యులు నాగరాజు. టీ. వంశి. జి. దీపు. ఏం. శ్రీను. కె. ప్రసాద్. ఏ. సాయన్న. డి. నవీన్. వి. రాకేష్. ఎన్. సృజన్. ఎల్. వంశీ. కె. సాయి. డి. లవన్. జగదీష్. జె. బాలు. తదితరులు పాల్గొన్నారు.

## మండల స్థాయి క్రీడ పోటీలను ప్రారంభించిన.ఎమ్మెల్యే పాయం

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా





భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు లో జడ్పీ హైస్కూల్లో మణుగూరు మండలం పాఠశాల స్థాయి క్రీడ పోటీలకు ముఖ్యఅతిథిగా విచ్చేసి విద్యార్థులచే గౌరవ వందనం స్వీకరించి అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి స్పోర్ట్స్ జెండాను ఆవిష్కరించారు.మండల స్థాయి క్రీడా పోటీలను ప్రారంభించిన పినపాక ఎమ్మెల్యే పాయం.ఆయన అనంతరం మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ క్రీడా స్ఫూర్తిని కలిగి ఉండి గెలుపు ఓటములను సమానంగా స్వీకరించాలని అన్నారు.సామర్థ్యాలను మెరుగుపరచుకుంటూ విజయ బావుటాను ఎగురవేయాలని అన్నారు. క్రీడల్లో కోకో,కబడ్డీ, వాలీబాల్,పోటీలలో పాల్గనేందుకు మండలంలోని 30 పాఠశాలల విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారని క్రీడలు ఆడడం వలన శారీరక ఆరోగ్యం మెరుగుపడుతుందని మానసిక ఒత్తిళ్లు తట్టుకుని బాగా చదువుకునే శక్తి లభిస్తుందని ఆటలతోపాటు విద్య లో కూడా పోటీ తత్వంతో చదువుకోవాలని తెలియజేశారు రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల కొరకు ఇంగ్లీష్ మీడియం ఏర్పాటుచేసి మెరుగైన విద్యను అందిస్తుందని తెలియజేశారు ఉపాధ్యాయులు పాఠశాలకు సంబంధించి పలు సమస్యలను నా దృష్టికి తీసుకురాగా వెంటనే మణుగూరు జడ్పీ హైస్కూల్ లో గ్రౌండ్ లెవలింగ్ కొరకు 10 లక్షల రూపాయలు సాంక్షన్ చేశానని కొద్ది రోజుల్లోనే పనులు ప్రారంభిస్తామని తెలియజేసిన పినపాక నియోజకవర్గ శాసనసభ్యు లుపాయం వెంకటేశ్వర్లు ఈ కార్యక్రమానికి ప్రభుత్వ అధికారులు,ఉపాధ్యాయులు, మణుగూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పిరినకి నవీన్,కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

## జూనియర్ కళాశాల ను తనిఖీ చేసిన జిల్లా విద్యాధికారి



ప్రజా గొంతుక ప్రతినిధి/ దుమ్ముగూడెం: జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి హెచ్. వెంకటేశ్వర్లు గురువారం దుమ్ముగూడెం ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఆకస్మిక తనిఖీ చేశారు. ముందుగా విద్యార్థులతో సమావేశం ఏర్పాటు చేసి, కళాశాల యొక్క పరిస్థితులను తెలుసుకున్నారు. అదేవిధంగా ప్రతి తరగతి గదిలో అధ్యాపకుల క్లాసులను పరిశీలిస్తూ, విద్యార్థుల సమస్యలను తెలుసుకున్నారు. ప్రతి అధ్యాపకుడు ఎంత సిలబస్ పూర్తి చేశారు విద్యార్థులను అడిగి తెలుసుకుని, విద్యార్థులు తమ అమూల్యమైన సమయాన్ని సద్వినియోగం చేసుకొని, తమ గమ్యాలను చేరుకోవాలని సూచించారు. అనంతరం కళాశాల సిబ్బంది, అధ్యాపక బృందంతో సమావేశం ఏర్పాటు కళాశాల రికార్డులను పరిశీలించారు. విద్యార్థుల హాజరు శాతాన్ని పరిశీలించిన విద్యాధికారి... విద్యార్థుల హాజరు శాతం పట్ల సంతృప్తి వ్యక్త పరుస్తూ, విద్యార్థులు హాజరు శాతం ఇంకా పెరిగేటట్లు చూడాలని కళాశాల ప్రిన్సిపాల్ ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో విద్యాధికారి పరిశీలించిన అన్ని రికార్డులు పట్ల సంతృప్తి వ్యక్తపరుస్తూ అధ్యాపకులు సిబ్బంది సమన్వయంతో పనిచేసి కళాశాలలోని విద్యార్థులు మంచి ఉత్తీర్ణత సాధించే విధంగా కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ శ్రీమతి సిహెచ్ కృష్ణవేణి అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

## అభ్యుదయ యూత్ ఉత్సవ కమిటీ



ఆధ్వర్యంలో అన్నప్రసాదాల పంపిణీ

ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్

అభ్యుదయ యూత్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో గురువారం రోజున ప్రియాంక ఆస్పటల్ యజమాన్యం వారి సహకారంతో శ్వేత ప్రియాంక సుధీర్ చేతుల మీదుగా అన్న ప్రసాద కార్యక్రమం చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మున్సిపల్ చైర్ పర్సన్ వెన్ రెడ్డి రాజు పూజా కార్యక్రమంలో పాల్గొన్న అనంతరం అన్న ప్రసాద కార్యక్రమంలో పాల్గొని రాంనగర్ కాలనీ వాసులకు అన్నా ప్రసాదాలు వడ్డీయడం జరిగింది ప్రతి సంవత్సరం వినాయకుడికి అన్న ప్రసా దానికి సహకరిస్తున్నాం ప్రియాంక ఆస్పటల్ వారికి మా కమిటీ తరఫున ప్రత్యేక ధన్యవాదాలు అదేవిధంగా ఇక్కడికి విచ్చేసిన పెద్దలు మంచి కంటి భాస్కర్ సేటు కి వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం గౌడ్ కి తాడూరి పరమేష్ కి గత సంవత్సరం లడ్డుగా విజేత చెరుకు రాకేష్ కి అభ్యుదయయూత్ ఉత్సవ కమిటీఅధ్యక్షులు చెవగోని వెంకటేష్ గౌడ్ వర్గాల కుమార్ గౌడ్ తొరుపునూరి బాబు గౌడ్ చెరుకు అశోక్ గౌడ్ తూర్పు నూరి.నరసింహ గౌడ్ .తూర్పు నూరి రవి గౌడ్ చెరుకు శీను గౌడ్ తూర్పు నూరి జంగయ్య బాలగోని నరసింహ.తూర్పు నూరి మల్లేశం గౌడ్ చెవగోని మహేష్ ఉష్కావుల శ్రీశైలం ఉషాకాగులవెంకటేష్ కళ్లెం నాగరాజు సంద గళ్ళ నాగరాజు తూర్పునూరి లింగస్వామి చెవగొని గణేష

## లంబోదరుడిని దర్శించుకున్న నకిరేకంటి సైదులు మాదిగ

(ప్రజా గొంతుక న్యూస్) సెప్టెంబర్19: నాగార్జున సాగర్ నియోజక వర్గం ప్రతినిధి::షేక్ షాకీర్:: హాలియా



నల్లగొండ జిల్లా:నాగార్జునసాగర్ నియోజకవర్గముహాలియా మున్సిపాలిటీలో మూడో వార్డు నందు,గణేష్ నవరాత్రి ఉత్సవాలలో భాగంగాసీకే యూత్ ఆహ్వానమేరకు వారిఆధ్వర్యంలోనిర్వహించన శ్రీ గణపతిని దర్శించుకున్న,,యూత్ కాంగ్రెస్ అనుముల మండల అధ్యక్షుడు నకిరేకంటి సైదులు మాదిగగణేష్ నవరాత్రి ఉత్సవాలలో సీకే యూత్ గణేష్ మండపం వద్ద గణేశుని దర్శించుకుని ప్రత్యేకపూజలు నిర్వహించారు.గణేష్ మండపం విచ్చేసిన స్టేజి దాతబీ నకిరేకంటి సైదులు మాదిగని సి కే యూత్ నిర్వాహకులు శాలువాతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో,మూడవ వార్డ్ కౌన్సిలర్ అన్నేపాక శ్రీనివాస్,సీకే యూత్ అధ్యక్షులు బండి రమేష్, గుజ్జరి వేమయ్య,లింగ కారి నరేష్, ఇండ్ల రాజేష్, రావులపాటి ఎల్లయ్య, గుజ్జరి అనిల్, పేర్ల సైదులు, చెన్నం హరీష్, నామిని పవన్,సీకే యూత్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## స్థానికులకే కోల్డ్ స్టోరేజ్ లో "ఉపాధి అవకాశం కల్పించాలి"

వర్ధన్నపేట ఎమ్మెల్యే విశ్రాత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజుకు వినతి సమర్పించిన 14 వ డివిజన్ కారల్ మార్క్స్ నగర్ కమిటీ సభ్యులు



వరంగల్, సెప్టెంబర్ 19 (ప్రజా గొంతుక):వరంగల్ జిల్లా వర్ధన్నపేట నియోజకవర్గం 14వ డివిజన్ ఏనుమాముల లోని కారల్ మార్క్స్ నగర్ పరిధిలో నూతనముగా ప్రారంభించబడుచున్న కోల్డ్ స్టోరేజ్ లో పలు విధములైన ఉపాధి 100 శాతం పనులు స్థానిక కారల్ మార్క్స్ నగర్ లో నివాసం ఉంటున్న పేద మధ్యతరగతి కుటుంబాలకు కేటాయించాలని గురువారం వర్ధన్నపేట ఎమ్మెల్యే, విశ్రాంత ఐపిఎస్ అధికారి కేఆర్ నాగరాజు ను కారల్ మార్క్స్ నగర్ వాసులు మర్యాదపూర్వకంగా కలిసి వినతి సమర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గంగారపు బాబు, ఆరేపల్లి లింగస్వామి, ఎలికట్టే బాబు, ఎస్ కె అప్సర్, ఎర్ర యాకయ్య, సుక్క ఏసు తదితరులు పాల్గొన్నారు.

## పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే దాసరి

ప్రజా గొంతుక ప్రతినిధి //కాల్వశ్రీరాంపూర్



కాల్వశ్రీరాంపూర్ మండలంలోని పెగడపల్లి గ్రామంలో ఇటీవల మృతి చెందిన మాజీ ఎంపిటిసి సుంకం మల్లారెడ్డి తల్లి సుంకం సరోజన మృతిచెందగా వారి కుటుంబాన్ని పరామర్శించిన పెద్దపెల్లి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి , వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వారి కుటుంబ సభ్యులు సుంకం రవీందర్ రెడ్డి , సుంకం సత్యనారాయణ రెడ్డి ,కాల్వ శ్రీరాంపూర్ మాజీ ఎంపీపీ నూనేటి సంపత్ యాదవ్, తెరాస యూత్ మండల అధ్యక్షుడు నూనెటి కుమార్ యాదవ్ , కూకట్ల నవీన్ యాదవ్, అడ్డగుంట శంకర్, మల్యాల రవి, నేరెళ్ల రవి, పింగిలి సత్యనారాయణ రెడ్డి, తొట్ల చింటూ, రాజిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## బస్సు పునరుద్ధరణకు కృషి చేసిన ఎమ్మెల్యే విజ్జన్న

ప్రజా గొంతుక ప్రతినిధి //కాల్వశ్రీరాంపూర్



గోదావరిఖని బస్ డిపోకు చెందిన పెద్దపల్లి- కాల్వశ్రీరాంపూర్ నైట్ హాల్ట్ బస్సు సుమారు పది నెలల నుండి బంద్ కావడం జరిగినది. దీనివలన శ్రీరాంపూర్ నుండి కునానం,వెన్నంపల్లి, జాఫర్ ఖాన్ పేట్ గ్రామాల ప్రజలు ఉదయం లేదా రాత్రి ఏడు దాటిన తర్వాత బస్సులు లేక నాన ఇబ్బందులకు గురికావాల్సి వచ్చిందని ఆయా గ్రామాల ప్రజలు మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్ దృష్టికి తీసుకువెళ్లగా ఆయన స్థానిక ఎమ్మెల్యే విజయరమణారావు కు వివరించగా గోదావరిఖని డిపో మేనేజర్ తో చరవాణిలో మాట్లాడగా బుధవారం రాత్రి నుండి కాల్వశ్రీరాంపూర్ కు ఆర్టీసీ అధికారులు బస్సులు వేయడం జరిగింది. బస్సును పునరుద్ధించడానికి సహకరించిన స్థానిక ఎమ్మెల్యే కు మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్, మండల పార్టీ అధ్యక్షులు గాజనవేన సదయ్య యాదవ్, కాంగ్రెస్ నాయకులు ఆయా గ్రామాల ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

# కులం పేరుతో దూషించిన వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని. కామారెడ్డి ఎస్పీ. సింధు శర్మకు. ఫిర్యాదు.



ప్రజాగొంతుక. కామారెడ్డి ప్రతినిధి సెప్టెంబర్ 19.24.

కులాంతర పెళ్లి చేసుకున్న దంపతులు అంత్యక్రియలకు హాజరైతే సాంఘిక బహిష్కరణ చేసి కులం పేరుతో అవమానపరిచిన వ్యక్తుల పైన చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని కామారెడ్డి జిల్లా ఎస్పీ సింధు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆర్ భాగయ్య, జిల్లా అధ్యక్షులు చిట్యాల సాయన్న. నిజామాబాద్ ఉమ్మడి జిల్లాల ఇన్చార్జి నాగభూషణం. జిల్లా రజక సంఘం అధ్యక్షులు రాజన్న ఉమ్మడి జిల్లా మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ అధ్యక్షులు మల్లని శివ మాట్లాడారు తాడ్వాయి గ్రామానికి చెందిన ఎస్సీ మాదిగ కులానికి చెందిన ఎరుకట్ల అక్షయ అదే గ్రామానికి చెందిన బీసీ కుర్మా కులానికి చెందిన బీర్ల అనిల్ గత ఐదు నెలల క్రితం ప్రేమించుకొని కులాంతర పెళ్లి చేసుకోవడం జరిగిందని. గత నెల అనిల్ మేనమామ బీర్ల రాజయ్య మృతి చెందాడని తెలిస్తే అంత్యక్రియలకు వెళ్ళినందుకు మాదిగ కులానికి చెందిన అమ్మాయితో ఎప్పుడైతే పెళ్లి చేసుకున్నావో అప్పుడే నీవు కూడా మాదిగ కులానికి చెందిన వాడివి అయినవాని , మీరిద్దరూ ఇక్కడ ఉంటే మేము అంత్యక్రియలు చేయమని చెప్పడంతో వెంటనే అక్కడినుండి తిరిగి రావడం జరిగిందని తెలిపారు. దీనిపైన తాడ్వాయి పోలీస్ స్టేషన్లో ఎస్సైకి ఫిర్యాదు చేస్తే పట్టించుకోవడంలేదని ఎమ్మార్పీఎస్ నాయకులు పోలీస్ స్టేషన్కి వెళ్తే ఎస్సై అవమానించి మాట్లాడుతున్నాడని తెలిపారు. అంతేకాకుండా కుర్మా కులస్తులు అనిల్ వారి అమ్మానాన్నతో కుర్మా కులస్తులతో మాట్లాడిన కూడా 5 లక్షల రూపాయల జరినామా అనిల్ కు విధిస్తామని అనడం జరిగిందని దీని పైన ఈరోజు జిల్లా ఎస్పీ కి ఫిర్యాదు చేయడం జరిగిందని వెంటనే జిల్లా ఎస్పీ వారికి న్యాయం చేస్తానని హామీ ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అక్షయ అనిల్ పాల్గొన్నారు. .

## రాహుల్ గాంధీ పై అనుచిత వాక్యాలు చేసిన మాజీ ఎమ్మెల్యేను అరెస్ట్ చేయాలి

ఐ ఎన్ టి యు సి మండల ప్రెసిడెంట్ మారపల్లి రాజేందర్
ప్రజా గొంతుక ప్రతినిధి : శాయంపేట 19/09



హనుమకొండ జిల్లా శాయంపేట మండలంలో రాహుల్ గాంధీ పై అనుచిత వాక్యాలు చేసినటువంటి ఢిల్లీ మాజీ ఎమ్మెల్యే తన్వీందర్ సింగ్ ను అరెస్ట్ చేసి చట్టరీత్య చర్యలు తీసుకోవాలని ఐ ఎన్ టి యు సి శాయంపేట మండలం ప్రెసిడెంట్ మారపల్లి రాజేందర్ అన్నారు సందర్భంగా రాజేందర్ మాట్లాడుతూ ప్రజాస్వామ్య బద్దంగా ఉండవలసిన వ్యక్తి అప్రజాస్వామ్య బద్ధంగా మాట్లాడడం చాలా బాధాకరమని ఆయనని బిజెపి నుండి బర్తఫ్ చేయాలని రాజేందర్ కోరారు దేశం కోసం త్యాగం చేసినటువంటి కుటుంబం రాహుల్ గాంధీ గుర్తు చేశారు వారి సేవలు దేశానికి అనిర్వచనీయమని రాజేందర్ తెలిపారు.

## తుమ్మేటి చిత్రపటానికి నివాళులర్పించిన ఎంపీ ఈటల

ప్రజా గొంతుక న్యూస్ /జమ్మికుంట టౌన్



జమ్మికుంట మాజీ మార్కెట్ చైర్మన్ తుమ్మేటి సమ్మిరెడ్డి గుండెపోటుతో మృతి చెందిన విషయం విధితమే. ఈ విషయం తెలుసుకున్న మల్కాజ్గిరి ఎంపీ ఈటల రాజేందర్ గురువారం జమ్మికుంటలో ఆయన చిత్రపటానికి పూలమాల సమర్పించి ఘన నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను కలిసి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. తుమ్మేటి సమ్మిరెడ్డి తో ఉన్న సానిహిత్యాన్ని గుర్తు చేసుకుని ఆవేదన వ్యక్తం చేశారు. మల్కాజిగిరి ఎంపీగా గెలుపొందిన తర్వాత మొదటిసారి జమ్మికుంటకు వచ్చిన ఈటల రాజేందర్ కు బిజెపి నాయకులు ప్రజలు ఘన స్వాగతం పలికారు. తదనంతరం ప్రజలతో మాట్లాడి వారి సమస్యల గురించి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సురేందర్ రాజు, మాజీ జెడ్పిటిసి శ్రీరామ్ శ్యామ్, జిల్లా ఉపాధ్యక్షులు సంపత్ రావు, శీలం శ్రీనివాస్, కంకణాల సురేందర్ రెడ్డి, జీడి మల్లేష్, గిరవేణ ఐలయ్య యాదవ్, ఆకుల రాజేందర్, సునీల్, రాకేష్ ,రాజేష్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ అధికారులను కలిసిన మాల మహానాడు మండల నూతన కమిటీ

వలిగొండ సెప్టెంబర్ 19 ప్రజా గొంతుక ప్రతినిధి



వలిగొండ.మాల మహానాడు మండల అధ్యక్షులు కూచిమల్ల నాగేష్ ఆధ్వర్యంలో గురువారం స్థానిక తహశీల్దార్ శ్రీనివాస్ రెడ్డి, ఎంపీడీవో జితేందర్ రెడ్డి మరియు సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ యుగంధర్ గౌడ్ ను కమిటీ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిశారు.

## ఐసిడిఎస్ ఆధ్వర్యంలో గర్భిణీ స్త్రీలకు శ్రీమంతాలు



ప్రజా గొంతుక ప్రతినిధి/దుమ్ముగూడెం: మండల పరిధిలోని మారుమూల గ్రామాలైన నిమ్మలగూడెం, లక్ష్మీపురం గ్రామాలలోని గర్భిణీ స్త్రీలకు అంగన్వాడి సూపర్వైజర్ ధనలక్ష్మి ఆధ్వర్యంలో శ్రీమంత వేడుకలను గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలు రక్తహీనత లేకుండా గ్రామాలలో సహజంగా లభించే ఆకుకూరలు, కూరగాయలు, పండ్లు వంటి పౌష్టికాహారాలను ఎక్కువగా తీసుకోవాలని, వ్యక్తిగత పరిశుభ్రతను పాటించాలని గర్భిణీ స్త్రీలకు సూచించారు. అదేవిధంగా గర్భిణీ స్త్రీలు అంగన్వాడీ సేవలను సద్వినియోగ పరుచుకొని, ఆశా వర్కర్ల సహాయ సహకారాలతో అన్ని రకముల ఆరోగ్య పరీక్షలు చేయించుకొని విశ్రాంతి తీసుకోవాలని సూచించారు. గ్రామంలోని ప్రాథమిక పాఠశాల ప్రధానోధ్యాయులు బి .రవి ముఖ్యఅతిథిగా పాల్గొని అంగన్వాడీకి పిల్లలను తప్పనిసరిగా పంపించాలని, మీతో పెరుగుతున్న మీ చిన్నారులకు మంచి ఆరోగ్యం కావాలంటే మీరు.. మంచి ఆహారం తీసుకోవాలని గర్భిణీ స్త్రీలకు తెలియజేశారు. ఈకార్యక్రమంలో సింగవరం పంచాయతీ టీచర్లు రమణకుమారి, సుశీల ,నిర్మల ,అచ్చమ్మ, తల్లులు, గ్రామస్థులు శేకర్,హరి తథితరులు పాల్గొన్నారు.

# వలిగొండ పట్టణ పలు విధుల్లో ఎమ్మెల్యే కుంభం పర్యటన

వలిగొండ సెప్టెంబర్ 19 ప్రజా గొంతుక ప్రతినిధి



వలిగొండ పట్టణ కేంద్రంలో స్థానిక శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి గురువారం ఉదయం స్థానిక నాయకులు, యువకులతో కలిసి పట్టణ కేంద్రంలోని పలు విధుల్లో పర్యటించి వార్డుల్లో నెలకొన్న సమస్యల గురించి ప్రజలను అడిగి తెలుసుకున్నారు. పర్యటనలో భాగంగా ప్రజలు సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా స్పందించిన ఎమ్మెల్యే సంబంధిత అధికారులను సమస్యలు పరిష్కరించే విధంగా ఆదేశించారు. అంతేకాకుండా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని స్థలం కొందరు అక్రమంగా ఆక్రమిస్తున్నారని ఆయన దృష్టికి తీసుకురాగా సంబంధిత అధికారులను చర్యలు తీసుకోవాలని, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని 30 పడకల ఆసుపత్రిగా తీర్చిదిద్ది త్వరలో మంత్రి దామోదర రాజనర్సింహ చేతుల మీదుగా ప్రారంభిస్తామని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో పట్టణ, మండల అధ్యక్షులు పాశం సత్తిరెడ్డి, కంకల కిష్టయ్య, మాజీ ఎంపీపీ నూతి రమేష్ రాజ్ ,మాజీ సర్పంచ్ పబ్బు ఉపేందర్ బోస్, నాయకులు మాజీ వైస్ ఎంపీపీ కుంభం వెంకట్ పాపిరెడ్డి, బత్తిని లింగయ్య, గరిసె రవి, బత్తిని సహదేవ్, బోళ్ల శ్రీనివాస్, కాసుల వెంకన్న, సత్యనారాయణ, మారగొని నరసింహ, బత్తిని వరుణ్, నాగేష్ గౌడ్, సయ్యద్ బాబా, రాపోలు శ్రీనివాస్, చిర్ర చందు, కొండూరు సాయి,ఎమ్మె లింగస్వామి, బత్తిని దేవేందర్ గౌడ్ ,బోలుగుల నరసింహ,ఆదిమూలం సోమేశ్ ,మైసొల్ల ప్రవీణ్, మరియు వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలలు మరియు కళాశాలను ఆకస్మిక తనఖీ చేసిన.... ఎంపీడీవో..

ప్రజా గొంతుక న్యూస్ నర్మెట// మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాల లోని బాలికల హాస్టల్లను ఎంపీడీవో అరవింద్ చౌదరి గురువారం ఆకస్మికంగా తనిఖీ చేసి,పలు రికార్డులను పరిశీలించి సూచనలు సలహాలు వార్డెన్ కు తెలియజేశారు. అనంతరం ఇంటర్ బాలికల అందిస్తున్న మధ్యాహ్న భోజనమును పరిశీలించారు. అదేవిధంగా ఆదర్శ పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులు మధ్యాహ్న భోజనమును పరిశీలించి సిబ్బందిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట పంచాయతీ కార్యదర్శి కందకట్ల శ్రీధర్ బిల్ కలెక్టర్ చిర్రా వెంకట్ రెడ్డి పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.



# పిసిసి అధ్యక్షులు. మహేష్ కుమార్ గౌడ్ ను కలిసిన టి యు ఎఫ్.రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చీమ.శ్రీనివాస్

హైదరాబాద్ సెప్టెంబర్ 19 గాంధీభవన్ ప్రజా గొంతుక డెస్క్.



పిసిసి నూతన అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్.ను. కలసి శుభాకాంక్షలు తెలిపిన తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాస్ గురువారం గాంధీభవన్.లో. మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు అలాగే ఈ నెల 27న హరిహర కళాభవన్.లో. జరుగు తెలంగాణ ఉద్యమకారుల ఆత్మీయ ఘన సన్మాన కార్యక్రమానికి రావాలని ఆహ్వానించడం జరిగింది ఈ కార్యక్రమంలో పటోళ్ల సురేందర్ రెడ్డి. ఓరుగంటి ఆనంద్. గుండేటి ఐలయ్య. గగన్. భాస్కర్.. అనంతలక్ష్మి. జానకి రెడ్డి. విష్ణువర్ధన్. తదితరులు పాల్గొన్నారు

# ప్లాస్టిక్ రహిత సమాజాన్ని నిర్మిద్దాం..

మున్సిపల్ కమీషనర్ మహమ్మద్ అయాజ్
ప్రజా గొంతుక న్యూస్/ జమ్మికుంట టౌన్



జమ్మికుంట మున్సిపాలిటీని ప్లాస్టిక్ రహిత సమాజంగా నిర్మిందద్దామని మున్సిపల్ కమీషనర్ మహమ్మద్ అయాజ్ తెలిపారు. గురువారం జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని నాయిని చెరువు పరిసర ప్రాంతాలలో మున్సిపల్ కమిషనర్ యండి ఆయాజ్ ఆధ్యర్యంలో ఇటీవల జరిగినటువంటి గణపతి నిమజ్జనం పరిసర ప్రాంతాలలో పరవేయబడినటువంటి ప్లాస్టిక్ మరియు ఇతర చెత్త, చెదారం కమీషనర్ అయాజ్ తో పాటు మున్సిపల్ సిబ్బంది నాయిని చెరువు లో చెత్త తొలగించారు. ప్లాస్టిక్ కవర్లు,పువ్వుల దండలు, కొబ్బరి చిప్పలు మరియు ఇతర చెత్తను తొలగించడంజరిగింది.మున్సిపల్ కమిషనర్ యండి ఆయాజ్ మాట్లాడుతూ నాయిని చెరువు బహిరంగ ప్రదేశాలలో మాల మూత్ర విసర్జన చేసినట్లయితే జరిమానాతో చట్టపరమైన చర్యలు తీసుకోబడుతుందని అయన తెలిపారు. ప్లాస్టిక్ కవర్లు, బాటిళ్లు మట్టిలో కలిసిపోవని ఎప్పటికి బయటే ఉంటాయని అయన అన్నారు. కూరగాయలు, కిరాణ సామాన్లు కొనేటప్పుడు జ్యూట్ బ్యాగ్ లను వాడాలని అయన మున్సిపాలిటీ ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ అధికారులతో పాటు పట్టణ ప్రజలు పలువురు పాల్గొన్నారు.

# విద్యుత్ స్తంభానికి ఢీకొని యువకుడికి తీవ్ర గాయాలు...!

అపస్మారక స్థితిలో ఉన్న యువకుడిని 108 ద్వారా ఆస్పత్రికి తరలించిన స్థానికులు.
ప్రజా గొంతుక న్యూస్ / జమ్మికుంట టౌన్



మంద సురేష్ (40) అనే మీర్జంపేట గ్రామానికి చెందిన వ్యక్తి గత కొద్ది కాలంగా జమ్మికుంటలో కారు డ్రైవర్ గా పనిచేస్తు జీవనం సాగిస్తున్నాడు గురువారం బైకు పైన సొంత పని మీద ఊరు వెళ్లి జమ్మికుంటకు వస్తున్న క్రమంలో ఇల్లందకుంట మండలం గడ్డివానిపల్లి %ఇ% రోడ్ గ్రామ సమీపంలో రోడ్డుపై ఉన్న విద్యుత్ స్తంభానికి బైక్ ఢీకొని తలకి గాయం కావడంతో అపస్మారక స్థితిలోకి పోయాడు. తీవ్ర రక్తస్రావంలో ఉన్న అతన్ని గమనించిన స్థానికులు 108 కి ఫోన్ చేయగా వెంటనే జమ్మికుంట నుండి హుటా హుటిన 108 అంబులెన్స్ అక్కడికి చేరుకొని తీవ్ర గాయాలైన వ్యక్తిని జమ్మికుంట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా ప్రభుత్వ ఆసుపత్రి సూపరిండెంట్ శ్రీకాంత్ రెడ్డి పరిశీలించి ప్రథమ చికిత్స అందించి. వరంగల్ ఎంజీఎం ఆసుపత్రికి తరలించారు. యువకుడు అపస్మారక స్థితిలో ఉన్నాడని తీవ్ర రక్తస్రావం జరిగిందని మెరుగైన చికిత్స కోసమే ఎంజీఎం కు తరలించామని జమ్మికుంట ప్రభుత్వ ఆసుపత్రి సూపరిండెంట్ శ్రీకాంత్ రెడ్డి తెలిపారు..

# కార్యకర్తల కు అండగా ఉంట



ఓబీసీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శిడా.వెన్న ఈశ్వరప్ప
ప్రజా గొంతుక న్యూస్ గండీడ్ సెప్టెంబర్ 19

మహబూబ్ నగర్ జిల్లా గండీడ్ మండలం, వెన్నచేడ్ గ్రామానికి చెందిన వడ్ల అర్జున్ అనే వ్యక్తి ఆకస్మికంగా గుండెపోటుతో మరణించాడని గ్రామ బిజెపినాయకులు, కుటుంబ సభ్యుల ద్వారా తెలుసుకున్న ఓబిసి మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డా.వెన్న ఈశ్వరప్ప అందుబాటులో లేని సందర్భంగా గ్రామ నాయకులు చేత ఐదువేల రూపాయల ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిబిజెపి కార్యకర్తకు అండగా ఉంటామని తెలిపారు.అలాగే బాధిత కుటుంబానికి అండగా ఉంటామని అధైర్యపడవద్దు అని సూచించారు.

# కేటీఆర్‌కు ఆ పేరు ఎలా వచ్చిందో అందరికీ తెలుసు

కాంగ్రెస్ పార్టీ బల్మూర్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రాంప్రసాద్ గౌడ్



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :- బీసీ కులగణనకు ప్రభుత్వం కట్టుబడి ఉందని కాంగ్రెస్ పార్టీ బల్మూర్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రాంప్రసాద్ గౌడ్ పేర్కొన్నారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడారు.కులగణన విషయంలో తమకు కేటీఆర్ నీతులు చెప్పాల్సిన అవసరం లేదని అన్నారు. ప్రభుత్వానికి డెడ్ లైన్ పెట్టేంత సీన్ కేటీఆర్‌కు లేదని విమర్శించారు. కులగణన చేయాలని కోరిందే రాహుల్ గాంధీ అని గుర్తుచేశారు. జనాభాలో ఎవరి వాటా ఎంతో తేల్చి.. అందుకు తగ్గట్టుగా నిధులు కేటాయించాలని రాహుల్ స్పష్టం చేశారని అన్నారు. స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లకు ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. బీఆర్ఎస్‌కు కులగణన పైన అంత చిత్తశుద్ధి ఉంటే అధికారంలో ఉన్నప్పుడు ఎందుకు మాట్లాడలేదని ప్రశ్నించారు. బీఆర్ఎస్ అధ్యక్షుడిగా కేసీఆర్,వర్కింగ్ ప్రెసిడెంట్‌గా కేటీఆర్, ప్రతిపక్ష నేతగా కేసీఆర్ ఉన్నాడు.. మూడు పదవులు వాళ్లకేనా..? అని అడిగారు. ఈ మూడు పదవులకు ముగ్గురు రాజీనామాలు చేసి.. బీసీలకు కేటాయించాలని కాంగ్రెస్ పార్టీ బల్మూర్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రాంప్రసాద్ గౌడ్ డిమాండ్ చేశారు. తమ పార్టీ బీసీ వ్యక్తి(మహేశ్ కుమార్ గౌడ్)కి పార్టీ రాష్ట్ర అధ్యక్ష పదవి ఇచ్చిందని తెలిపారు. బీసీలకు మంత్రివర్గంలో మరింత ప్రాధాన్యత ఇస్తామని ముఖ్యమంత్రి స్వయంగా ప్రకటించారని గుర్తుచేశారు. కులాల వారీగా కార్పొరేషన్లు ఏర్పాటు చేసి చైర్మన్లను నియమించామని.. బీసీలపై తమకున్న చిత్తశుద్ధిని ఎవరూ ప్రశ్నించలేరని మండిపడ్డారు. ప్రభుత్వానికి ప్రజల్లో వస్తోన్న ఆదరణ చూసి ఓర్వలేక విమర్శలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్‌లో చివరకు మిగిలేది ఆ నలుగురే(కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావు, కవిత) అని జోస్యం చెప్పారు. ఇచ్చిన మాట ప్రకారం గల్ఫ్ కార్మికుల సంక్షేమం కోసం ప్రత్యేకంగా జీవో తీసుకొచ్చామని చెప్పారు. గల్ఫ్ కార్మికులను బీఆర్ఎస్ ఏనాడూ పట్టించుకోలేదని అన్నారు. 'బాబు.. చిట్టి' అని తాము కూడా కేటీఆర్‌ను పిలవాల్సి వస్తుందని హెచ్చరించారు. అసలు చంద్రబాబు లేకపోతే కేసీఆర్ ఎక్కడ ఉండేవాడో కేటీఆర్ గుర్తుతెచ్చుకోవాలని హితవు పలికారు. ఎన్టీఆర్ మెప్పు కోసమే.. కల్వకుంట్ల తారక రామారావు అనే పేరును కేసీఆర్ పెట్టారని అన్నారు. రాహుల్ గాంధీని కాకా పట్టాల్సిన అవసరం రేవంత్ రెడ్డికి లేదని అన్నారు. రాజీవ్ గాంధీ విగ్రహాన్ని వివాదం చేయొద్దని సూచించారు. అంత ప్రేమ ఉంటే పదేళ్లలో తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఎందుకు ఏర్పాటు చేయలేదని మండిపడ్డారు. బీఆర్ఎస్ నేతల అరిగిపోయిన రికార్డులను జనం వినడం మానేశారని ఎద్దేవా చేశారు.

# బత్తెపల్లి.బట్టిగూడెం గ్రామాల్లో వైద్య శిబిరం

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ చర్ల మండలం





భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం సత్య నారాయణ పురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ఉన్న బత్తెనపల్లి.బట్టిగూడెం గ్రామాల్లో డాక్టర్ దివ్య నయన ఆధ్వర్యంలో వైద్య శిబిరం ను నిర్వహించారు.గ్రామల్లోడ్రై డే ను పరిశీలించారు.7 జ్వరం బాధితులకు రక్త పరీక్ష చేసి, మలేరియా లేదని నిర్ధారణ చేసి చికిత్స చేయడం జరిగినది.96 మందికి సాధారణ వ్యాధుల కు మందులు ఇవ్వడం జరిగినది.గర్భిణీ స్త్రీలకు పరీక్షలు చెయ్యడం జరిగినది.అలాగే ప్రతి నెల గర్భిణీ పరీక్షలు చేయించుట కొరకు హాస్పిటల్ కి రావాలని మరియు సురక్షిత కాన్పు కొరకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రము సత్యనారాయణపురం కి రావాలి అని చెప్పడం జరిగినది జ్వరాలు వచ్చిన వెంటనే అశ్రద్ధ చెయ్యకుండా ఆసుపత్రికి కి రావలెనని చెప్పడం జరిగిందివ్యాధినిరోధక టీకాలు 0 - 5 సంవత్సర పిల్లలు తప్పకుండా వేయించుకోవాలి.దోమల వలన వచ్చే వ్యాధుల గురించి చెప్పడం జరిగినది.కాచి చల్లార్చిన నీళ్లు త్రాగాలి.నీటి నిల్వలు లేకుండా చూడాలని.ఆశా యాంటి లార్వలు తెమీఫోస్ ద్రావణం చల్లా లనిఅందరూ తప్పనిసరిగా దోమతెరలు కట్టుకోవాలి.జ్వరం వచ్చిన వెంటనే ఆశా ఆర్ డి టి మరియు రక్త పూతలు తీసి, వారిని ఆసుపత్రి కి పంపించాలి అనిఆదేశించారు.ఇంటి,ఇంటి కి తిరిగి పరిశీలించారు.ఈ కార్యక్రమంలో హెచ్.ఈ.ఓ బాబురావు.హెల్త్ అసిస్టెంట్స్ వరప్రసాద్, సుబ్బారావు రాజేశ్వరి. సుజాత.ఆశా కార్యకర్త జోగమ్మ తదితరులు పాల్గొన్నారు.

# బ్యాక్టీరియా ఎండాకు తెగుళ్లు నివారణకు పలు సూచనలు...

జిల్లా వ్యవసాయ అధికారి డి .ఆదిరెడ్డి
ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :





పెద్దపల్లి మండలంలోని గురువారం రోజున పలు గ్రామాలలో జిల్లా వ్యవసాయ అధికారి డి .ఆదిరెడ్డి,సహాయ వ్యవసాయ సంచాలకులు ఎం . శ్రీనాథ్, మండల వ్యవసాయ అధికారి మరియు వ్యవసాయ విస్తీర్ణ అధికారులు పర్యటించగా అక్కడక్కడ రైతులు తమ వరి పొలాలలో బ్యాక్టీరియా ఎండాకు తెగుళ్లు ఆశించిందని తెలుపగా వారికి బ్యాక్టీరియా ఎండాకు తెగుళ్లు నివారణకు పలు సూచనలు తెలియజేసినారు.రాష్ట్రవ్యాప్తంగా అధిక గాలులు వీచడం మరియు వర్షాలు పడడం వలన వరి పంట పసుపు రంగుకు మారడం మరియు కొనల నుండి తెల్లటి చారలు ఏర్పడటం గమనించడమైనది. ఇలాంటి పరిస్థితులలో రైతులు ఆందోళన చెందకుండా వర్షాలు తగ్గిన తర్వాత పైపాటుగా ఎరువులు వేసినట్లయితే పంట ఆరోగ్యంగా పెరిగే అవకాశం ఉంది. అలాగే తెగుళ్ల లక్షణాలు తొలి దశలో గుర్తిస్తే నత్రజని ఎరువును తాత్కాలికంగా ఆపాలి. పంట అంకుర దశకు చేరని పొలాలలో పైపాటుగా నత్రజని మరియు పొటాష్ ఎరువును వేసుకోవాలి.బ్యాక్టీరియా ఎండాకు తెగులు వ్యాప్తిని నివారించడానికి కాపర్ హైడ్రాక్సైడ్ 400 గ్రాములుం స్టెప్టోమైసిన్ సల్ఫేట్ 60 గ్రాములు ఒక ఎకరానికి పిచికారి చేయాలి . తగ్గనియెడల రెండవ దఫాగా హెక్సా క్లోనజోల్ ం ప్లాంటోమైసిన్ పిచికారి చేయాలి. ఆఖరి దఫాగా పొటాష్ ఎరువులను వెయ్యాలి అలాగే కాపర్ శిలీంద్ర నాశనులను పూత దశలో ఉన్న వరి పంటలో పిచికారి చేయరాదు.

కావున రైతులు ఆందోళన చెందకుండా పైన తెలిపిన మందులను పిచికారి చేసుకొని ఈ తెగుళ్లను సమర్ధవంతంగా నివారించుకోవచ్చు. అని తెలిపారు.

# జిల్లా స్థాయి క్రీడలకు గ్రీన్ గ్రోవ్ విద్యార్థులు

ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్



68వ పాఠశాలల క్రీడల సందర్భంగా గురువారం రోజున యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మున్సిపల్ పరిధిలోని తంగడపల్లి జెడ్ పి హెచ్ ఎస్ లో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఎస్ జి ఎఫ్ వారు నిర్ణయించిన కబడ్డీ ,వాలీబాల్, ఖో ఖో క్రీడలలో చౌటుప్పల పట్టణ పరిధిలోని గ్రీన్ గ్రోవ్ పాఠశాల కు చెందిన విద్యార్థులు టి నిఖిల్ రెడ్డి అండర్ 17 వాలీబాల్ విభాగం లో ,ఎన్ సాయి గణేష్, టి.హర్షిత్ రెడ్డి అండర్ 14 వాలీబాల్ విభాగంలో జిల్లాస్థాయికి ఎంపిక కాబడినారు. అదేవిధంగా ఖో ఖో అండర్ 17 విభాగంలో రిత్విక్, బి నిఖిల్ రెడ్డి, ఏ సాహిత్ రెడ్డి అండర్ 14 ఖో ఖో విభాగంలో ఏ సాత్విక్ ఎంపిక కాబడినారని ఎస్ జి ఎఫ్ నిర్వాహకులు తెలియజేశారు. చక్కని ప్రతిభ కనబరిచి జిల్లా స్థాయి క్రీడలకు ఎంపిక కాబడిన ఈ విద్యార్థులు తదుపరి నిర్వహించే జిల్లాస్థాయి క్రీడల్లో పాల్గొంటారని తెలియజేశారు. విద్యార్థులను, పాఠశాల క్రీడా ఉపాధ్యాయుడు అనిల్ ని పాఠశాల చైర్పర్సన్ బండి వీణ అనిల్ కుమార్ రెడ్డి పాఠశాల డైరెక్టర్ ఎస్ లక్ష్మి ఉపాధ్యాయులు తల్లిదండ్రులు అభినందించారు.

# లబ్ధిదారులకు ఈపిఎఫ్ కనీస పెన్షన్ రూ.5వేలకు పెంచాలి...

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :



ఉద్యోగ భద్రత నిధి కనీస పెన్షన్ రూ.5వేలకు పెంచాలని భారతీయ మజ్దూర్ సంఘ్ నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు జిల్లా కలెక్టరేటు ఎదుట గురువారం ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి కంది శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ, దేశంలో నిత్యం 40లక్షల మంది కార్మికులు ఉద్యోగం చేస్తున్నారని, వారికి చెల్లించే వేతనం నుండి 12శాతం కార్మికులు, యాజమాన్యం 12శాతం ప్రావిడెంట్ ఫండ్ వాటా చెల్లిస్తున్నదని తెలిపారు. ప్రావిడెంటు ఫండ్ వాటా చెల్లించినప్పటికీ 58యేళ్ళకు పదవీ విరమణ తర్వాత కనీస పెన్షన్ రూ.వెయ్యి కూడా రావడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. గత కాంగ్రెస్ ప్రభుత్వంలో బీడీ కార్మికుల పెన్షన్ ఒక్క రూపాయి మాత్రమే వచ్చేదని, అనేక పోరాటాల అనంతరం రూ.వందకు పెంచడం జరిగిందని తెలిపారు. అయితే బిజెపి అధికారంలో వచ్చిన తర్వాత భారత ప్రధాని నరేంద్రమోదీ పెన్షన్ విధానంలో సమూలమైన మార్పులు తీసుకువచ్చి రూ.వెయ్యికి పెన్షనులు పెంచారని అన్నారు. 2014లో భారతీయ మజ్దూర్ సంఘ్ చేసిన సూచన మేరకు పెన్షన్ విధానంలో మార్పులు వచ్చాయని, ఇది బిఎంఎస్ సాధించిన విజయాలలో ఒకటని గుర్తు చేశారు. ప్రావిడెంట్ ఫండ్ పెన్షన్ విధానంలో మార్పులు తీసుకువచ్చి రూ.5వేల పెన్షన్ ఇవ్వాల్సిందేనని, పెన్షన్ దారులందరికీ ఆరోగ్యభీమా వర్తింపజేయాలని శ్రీనివాస్ గౌడ్ డిమాండ్ చేశారు. లేనిపక్షంలో బిఎంఎస్ ఆధ్వర్యంలో భారీ ఆందోళన కార్యకరమాలకు పిలుపునిస్తామని ప్రకటించారు. అనంతరం జిల్లా అదనపు కలెక్టరుకు వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ నిరసనలో జిల్లా సహాయ కార్యదర్శి సంటి గణపతి, సింగరేణి బిఎంఎస్ యూనియన్ అధ్యక్షులు యాదగిరి సత్తయ్య, భవన నిర్మాణ కార్మికులు నర్సయ్య, మల్లేష్, రాజేశం, సతీష్, సందీప్, శ్రీహరి, రాజేశం, బిఎంఎస్ నాయకులు పాల్గొనారు.

# నేత్రదాత అశోద వంశీ సంస్మరణ సభ...

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :



సదాశయ ఫౌండేషన్ జాతీయ కార్యదర్శి మేరుగు భీష్మాచారి ఆధ్వర్యంలో,నేత్రదాత అశోద వంశి సంస్మరణ సభను,వారి స్వగృహం పెద్దపల్లి జిల్లా ధర్మారం లో నిర్వహించి,దాత భార్య స్వాతి, తల్లి తండ్రులు లలిత -శంకరయ్య లకు జ్ఞాపిక అందజేసి ధన్యవాదాలు తెలపడం జరిగింది.సంస్మరణ సభకు వచ్చిన బంధు మిత్రులకు భీష్మాచారి నేత్ర,అవయవ శరీర దానాలపై అవగాహన కల్పించారు.ఎంత డబ్బు పోసినా మార్కెట్లో లభించని మరియు బాధితులకు కొత్త జీవితాలను ప్రసాదించే నేత్ర, అవయవాలను మరణానంతరం మట్టిలో వృధా పోనీయకుండా దానం చేసి,మానవ జన్మను చరితార్థం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో సదాశయ ఫౌండేషన్ ధర్మారం ప్రతినిధి గుమ్మడి శ్రీహరి, ఓదెల ప్రతినిధి క్యాతం మల్లేశం నేత్రదాత అశోద వంశీకి నివాళులు అర్పించి,కుటుంబ సభ్యులకు అభినందనలు తెలిపారు.

# రాహుల్ గాంధీ పై అనిచిత వ్యాఖ్యలు చేసిన మోదీ అమిత్ షాదిష్టిబొమ్మల దహనం

రాహుల్ గాంధీకి క్షమాపణలు చెప్పాలి కాంగ్రెస్ నాయకుల డిమాండ్





ప్రజా గొంతుక న్యూస్ మంచిర్యాల పట్టణం గురువారం బీజేపీ మాజీ ఎమ్మెల్యే తన్వీర్ సింగ్ కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ పై చేసిన అనుచిత వ్యాఖ్యలపై కాంగ్రెస్ నేతలు భగ్గుమన్నారు. బీజేపీ తీరును నిరసిస్తూ బెల్లంపల్లి చౌరస్తాలో ప్రధాన మంత్రి నరేంద్రమోదీ, హోంమంత్రి అమిత్ షా, తన్వీర్ సింగ్ ల దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈసందర్భంగా, ఎస్టీ ఫైనాన్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ కోట్నాక తిరుపతి, పీసీసీ ప్రధాన కార్యదర్శి చిట్ల సత్యనారాయణ, పట్టణ అధ్యక్షుడు తూముల నరేష్, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు పెంట రజిత మాట్లాడుతూ, రాహుల్ గాంధీని హత్య చేస్తానని హెచ్చరించడాన్ని ఖండించారు. దేశం కోసం, ప్రజల కోసం ప్రాణ త్యాగం చేసిన కుటుంబం చరిత్ర రాహుల్ గాంధీ దని గుర్తు చేశారు. తన్వీర్ సింగ్ వ్యాఖ్యలను బీజేపీ అగ్రనేత లు ఆక్షేపించకపోవడం దారుణమని వ్యాఖ్యానించారు. బీజేపీ దేశంలోని ప్రజలను మతం పేరుతో విభజించే కుట్రకు పాల్పడుతోందని విమర్శించారు. దేశ సమైక్యత కోసం రాహుల్ గాంధీ పాదయాత్ర చేస్తే అఖండ ప్రజలు అండగా నిలవడాన్ని బీజేపీ జీర్ణించుకోలేక పోతోందని అన్నారు. బీజేపీ విధానాలను మార్చుకుని కులం, మతం పేరిట రాజకీయాలు చేయవద్దని హితవు పలికారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ నేతలు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# గ్రామాల ప్రజాప్రతినిధులతో అఖిలపక్ష సమావేశం

ఓటర్ల జాబితా పై సందేహాలు ఉంటే తెలపండి.
అఖిలపక్ష నాయకుల సమావేశంలో ఎంపీడీవో భీమేష్.
ప్రజా గొంతుక న్యూస్ / జమ్మికుంట టౌన్



జమ్మికుంట మండలంలోని వివిధ గ్రామాల ప్రజాప్రతినిధులతో అఖిలపక్ష సమావేశాన్ని గురువారం జమ్మికుంట ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో భీమేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండలంలోని అఖిలపక్ష నాయకులు బిఎల్వోలు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ, గ్రామపంచాయతీ ఎన్నికల కోసం ప్రచురించిన ముసాయిదా ఓటర్ల జాబితాలో లో ఏమైనా లోపాలు ఉంటే మరో రెండు రోజుల అవకాశం ఇస్తున్నామని ఏమైనా సందేహాలు ఉంటే మా దృష్టికి తీసుకురావాలని వారికి సూచించారు. మీకు అందుబాటులో బిఎల్వోలు ఉంటారని ఏమైనా సమస్యలు ఉంటే వారికి తెలపాలని సూచించారు. పార్లమెంటు ఎన్నికల్లో ఉన్న ఓటర్ జాబితా ఆధారంగానే ఇప్పుడు గ్రామ పంచాయతీలకు పంపించడం జరిగిందని కొత్తగా చేరిన వారి లిస్టు ఇంకా అందుబాటులోకి రాలేదని ప్రస్తుతం ఉన్న లిస్టులో చనిపోయిన వారి పేర్లు ఉన్న పేర్లు తప్పులు పడిన ఏదైనా సవరణలు ఉంటే సరిదిద్దుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ వెంకటేశ్వర్లు బిఎల్వోలు అఖిలపక్ష నాయకులు పాల్గొన్నారు.

# శ్రీశైలంలో భజన కీర్తనలు అలపించిన పాలేపల్లి రామాంజనేయ భజన మండలి

ప్రజా గొంతుక న్యూస్ దోమ ప్రతినిధి కృష్ణ యాదవ్




పాలేపల్లి గ్రామానికి చెందిన శ్రీ రామాంజనేయ భజన మండలి బృందానికి అరుదైన గౌరవం దక్కింది.శ్రీశైలం దేవాలయ ఆహ్వానం మేరకు శ్రీ రామాంజనేయ భజన మండలి బృందం ఆలయ ప్రాంగణంలో భజన సంకీర్తనలు ఆలపించారు. భజన మండలి సభ్యులు అలపించిన కీర్తనలు భక్తులను భక్తి పారష్యములతో ముంచేస్తారు. అనంతరం దేవస్థానం వారు భజన మండలి సభ్యులను సన్మానించి,ప్రత్యేక దర్శనాన్ని ఏర్పాటు చేశారు.శ్రీశైలం దేవస్థానం ఆహ్వానించి స్వామివారి సన్నిధిలో భజన చేసే అవకాశం కల్పించినందుకు భజన మండలి సభ్యులు తిరుపతి,ఆత్మలింగం, నర్సింలు,సి.వెంకటయ్య,కిష్టప్ప,శ్రీశైలం,చంద్రశేఖర్,ఏం వెంకటయ్య,చంద్రయ్య,బసప్ప,చెన్నప్ప,రామచంద్రయ్య,భీమయ్య,రఘుపతి కృతజ్ఞతలు తెలిపారు.

## పి ఆర్ టి యు టి ఎస్ నూతన అధ్యక్షులుగా విజయనంద్

వలిగొండ సెప్టెంబర్ 19 ప్రజా గొంతుక ప్రతినిధి.
పి ఆర్ టి యు టి ఎస్ యూనియన్ ఎన్నికలు నిర్వహించగా రెండవసారి కూడా గురువారం



వలిగొండ మండల పి ఆర్ టి యు టీఎస్ అధ్యక్షులుగా పసల విజయానందం ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు ప్రధాన కార్యదర్శిగా ఎం సోమ్లా నాయక్ ను అసోసియేట్ అధ్యక్షులుగా మహమ్మద్ ఆయాజ్ ను కార్యదర్శిగా శ్రీనివాస్ మహిళా ఉపాధ్యక్షురాలుగా అరుంధతి మహిళా కార్యదర్శిగా రేణుక వీరిని నూతన కమిటీగా ఎన్నుకోవడం జరిగిందని తెలిపారు అనంతరం నూతన అధ్యక్షులు విజయానంద్ మాట్లాడుతూ నా ఎన్నికకు సహకరించిన ఉపాధ్యాయులందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు ఉపాధ్యాయుల సమస్యలపై పోరాడుతానని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో పి ఆర్ టి యు టీఎస్ జిల్లా అధ్యక్షులు జాలిగామ రామ్మోహన్ రావు జిల్లా ముఖ్య సలహాదారులు మంద సోమరాజు మాజీ జిల్లా గౌరవ అధ్యక్షులు మోట సత్తయ్య జిల్లా క్రమశిక్షణ సంఘం చైర్మన్ పాతూరు సురేందర్ రెడ్డి రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు అమరేందర్ రెడ్డి ఎన్నికల అధికారులు ఆలేరు మండల పి ఆర్ టి యు అధ్యక్షులు గడసంతుల మధుసూదన్ అసోసియేషన్ అధ్యక్షులు మాదాని జోసెఫ్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు మేడి యాదయ్య తదితరులు పాల్గొన్నారు

## స్వశక్తి మహిళలకు పెరటి కోల్లు కోడిపిల్లల పంపిణీ ఏపిఎం లతా మంగేశ్వరి

ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి :



ఓదెల మండలం లోని స్వశక్తి మహిళలకు ముఖ్యమంత్రి చెప్పినట్టు మహిళలకు ఇందిరా మహిళా శక్తి లో భాగంగా కోడిపిల్ల లను సభ్యులకు బ్యాంక్ లింకేజీ,స్త్రీనిది ఋణం,గ్రామ సంఘం నుండి, సంఘము అప్పు ల ద్వారా పెరటి కోల్లు కోడిపిల్ల లను పెంచడానికి ఇవ్వడం జరిగింది.అదే విధంగా జీలకుంట గ్రామంలో చర్లపల్లి కవిత కి మదర్ యూనిట్ క్రింద 1000 కొడిపిల్లలను ఇవ్వడం జరిగిందని.ఈ కార్యక్రమం లో ఏపిఎం లతా మంగేశ్వరి,సీసీ లు మారెళ్ళ. శ్రీనివాస్,మల్లయ్య,కొమురయ్య,విజయ,రాజకుమారి అకౌంటెంట్ భవాని ఆపరేటర్ పవన్ కుమార్,విఓఏ లు,మహిళలు మరియు తదితరులు పాల్గొన్నారు.

## కంగ్టి లో ఓటరు జాబితా పై సమీక్ష సమావేశం

కంగ్టి . ప్రజా గొంతుక న్యూస్



సంగారెడ్డి జిల్లా కంగ్టి మండల కేంద్రంలో గురువారం మండల పరిషత్ సమావేశ మందిరంలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఎంపిడిఓ సత్తయ్య,సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రానున్న గ్రామపంచాయతీ ఎన్నికల ఓటరు జాబితా తయారీపై చర్చించి సలహాలు సూచనలు స్వీకరించారు.ఈ కార్యక్రమంలో ఎంపిఓ సుభాష్, రాజకీయ పార్టీల నాయకులు, కార్యదర్శులు సిబ్బంది తదితరులు ఉన్నారు.

## కాల్వశ్రీరాంపూర్ నూతన తహసిల్దార్ కు సన్మానం

ప్రజా గొంతుక ప్రతినిధి//కాల్వశ్రీరాంపూర్

కాల్వ శ్రీరాంపూర్ తహసిల్దార్ గా ఎండి వకీల్ బాధ్యతలు స్వీకరించారు. గురువారం మాజీ ఎంపీపీ నూనేటి సంపత్ కుమార్ యాదవ్, మాజీ జెడ్పిటిసి వంగల తిరుపతిరెడ్డి,తహసిల్దార్ ఎండి వకీల్ తో పాటు డిప్యూటీ తాసిల్దార్ గర్రెపల్లి శంకర్ లను శాల్వాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు ఆడెపు శ్రీదేవి- రాజు, గోనే శ్యామ్, బుర్ర మంగ- సదానందం,కాసం శ్రీనివాస్ రెడ్డి, కొనుకటి మల్లారెడ్డి, మాజీ ఎంపీటీసీలు కొల్లూరి రమాదేవి -రాజమల్లు, కదురు మానస- సతీష్, మాజీ ఉపసర్పంచ్ సుదాటి కరుణాకర్ రావు తదితరులు ఉన్నారు.



## గణేష్ నిమజ్జనం చేయడానికి బయలుదేరిన తుక్కాపూర ముదిరాజ్ సంఘం

ప్రజా గొంతుక న్యూస్ యాదాద్రి ఆత్మకూర్ (ఎం)



ఆత్మకూరు(ఎం)మండల పరిధిలోని తుక్కాపురం గ్రామంలో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో గణేష్ నవరాత్రి ఉత్సవాలు ముగించుకొని నిమజ్జనం చేయడానికి ముదిరాజ్ సంఘం నాయకులు భద్రాచలం బయలుదేరారు,వారి వెంట తాజా మాజీ సర్పంచ్ దయ్యాల రాజు, తాజా మాజీ ఉప సర్పంచ్ మారుపాక అంజయ్య వెళ్లారు,ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గణేష్ నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరుపుకొని 9 రోజులు నిత్యం పూజలు అందుకున్న గణపయ్యని భక్తి శ్రద్ధలతో ముదిరాజ్ సంఘం సభ్యులు,గ్రామ ప్రజలు దర్శనం చేసుకొని మొక్కులు మొక్కుకున్నారు,సిద్ధి బుద్ధి ప్రసాదించాలని కోరుకున్నారు . ఈ కార్యక్రమంలో కల్వల నర్సింహ,సత్తయ్య, శ్రీకాంత్,సంపత్,మేడబోయిన నర్సింహ,పొన్నగాని దేవేందర్,బడికే శ్రీశైలం,కవిడే స్వామి,బద్దుల రామచంద్రు,శ్రీరామోజు కిషన్,కొండే బిక్షం తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతమైన వాతావరణంలో ర్యాలీ నిర్వహించాలి

పోలీస్ కమీషనర్ ఎం. శ్రీనివాస్ ఐపిఎస్.,
ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :



పెద్దపల్లి పట్టణం లో సీపీ సందర్శించి ముస్లిం సోదరులు నిర్వహించిన ర్యాలీ కోసం ఏర్పాటు చేసిన బందోబస్త్ ఏర్పాట్లు ను పెద్దపల్లి డీసీపీ చేతన ఐపిఎస్., ఇతర పోలీస్ అధికారులతో కలిసి సీపీ పరిశీలించి ప్రశాంతమైన వాతావరణం లో ర్యాలీ నిర్వహించాలని సూచించారు. రెండు రోజుల కిందట శాంతియుత వాతావరణంలో ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన గణేశ్ నిమజ్జనం కార్యక్రమంలో పోలీసులు సక్సెస్ అయ్యారని, అదే స్ఫూర్తితో మిలాద్-ఉన్-నబీ ర్యాలీలను కూడా శాంతియుత వాతావరణంలో నిర్వహించేందుకు పోలీస్ శాఖ తరుపున అన్ని ఏర్పాట్లు చేసి ర్యాలీలు నిర్వహించే నిర్వాహకులతో సంబంధిత అధికారులు ఎప్పటికప్పుడు మాట్లాడుతూ ర్యాలీ తీసే మార్గాలను ముందుగానే తెలుసుకొని, ఆ మార్గాల్లో సాధారణ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా బందోబస్త్ ఏర్పాటు జరిగింది అన్నారు.సిపి వెంట అడిషనల్ డీసీపీ అడ్మిన్ సి రాజు, స్పెషల్ బ్రాంచ్ ఏసిపి రాఘవేంద్రరావు, పెద్దపెల్లి ఏ సి పి జి కృష్ణ, పెద్దపల్లి సీఐ ప్రవీణ్ కుమార్, పెద్దపల్లి ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ అనిల్ కుమార్, ఎస్ఐ లు తదితరులు పాల్గొన్నారు.

## చనిపోయిన కుటుంబాలకు ఆర్థిక సహాయం చేసి ఆ కుటుంబాలకు పెద్ద దిక్కుగా నిలుస్తున్నచేయూత సభ్యులు

ప్రజా గొంతుక ప్రతినిధి,డిండి :



యువత చేయూత అనే నినాదం తో డిండి గ్రామంలో ఎవరు మరణించిన కుల మత బేధం లేకుండా ప్రతి ఒక్కరికి ఏదో ఒక విదంగా సహకరించాలన్న దృఢ సంకల్పం తో 23 మంది గ్రూపు సభ్యులుగా ఏర్పడి ఆర్థిక సహాయం అందిస్తున్న చేయూత సభ్యులు బుధవారం అవుట లక్ష్మమ్మ మరణించటం తో వారి కుటుంబానికి పదివేల రూపాయలు ఆర్థిక సహాయం అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో చేయూత సభ్యులుపున్న దినేష్, బాదమోని శ్రీనివాస్ గౌడ్, ఏటి కృష్ణ ,అవుట మల్లేష్, బుషిపాక బాలయ్య , అవుట రామస్వామి, తదితరులు పాల్గొన్నారు.

## జోనల్ స్థాయి క్రీడా పోటీలలో సత్త చాటిన ఆదర్శ పాఠశాల విద్యార్థులు

ప్రిన్సిపాల్ జ్యోతి ఎఫ్సిబా

కుల్కచర్ల,ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య): వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత బాలుర పాఠశాలలో జోనల్ స్థాయి క్రీడా పోటీలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ జ్యోతి ఎఫ్సిబా మాట్లాడుతూ జోనల్ స్థాయి వాలీబాల్ క్రీడా పోటీలలో ముజాహిద్ పూర్ ఆదర్శ పాఠశాల విద్యార్థులు సత్త చాటడం గర్వంగా ఉందని అన్నారు.ముఖ్యంగా బాలురు,బాలికలు 14 ఇయర్స్ విభాగంలో మొదటి స్థానం. అదేవిధంగా బాలికలు 17 ఇయర్స్ విభాగంలో రెండవ స్థానం సంపాదించడం అభినందనీయమని కొనియాడారు. విద్యార్థులలో దాగి ఉన్న క్రీడ నైపుణ్యాన్ని మా పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు కృష్ణారెడ్డి వెలికితీయడం వల్ల వారిని అభినందించారు.గెలుపొందిన క్రీడాకారులను అభినందించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల అధ్యాపకులు,విద్యార్థులు ఉన్నారు.




## చిన్న పిల్లలకు పోషణ మహోత్సవ కార్యక్రమం.



ప్రజా గొంతుక న్యూస్//జనగామ జిల్లా మండలం బొమ్మకూర్ సెక్టార్ అంగన్వాడీ కేంద్రాలలో ఆరు నెలలు నిండిన చిన్న పిల్లలకు అన్నప్రాసన్న కార్యక్రమాన్ని సిడిపిఓ రమాదేవి హాజరై నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆరు నెలలు నిండిన పిల్లలకు తల్లిపాలతో పాటు పోషక విలువలు కలిగిన ఆహారాన్ని అందించాల్సిందిగా తెలియజేశారు తక్కువ బరువు ఉన్న పిల్లలను గుర్తించి వారికి మెనూ ప్రకారం ఆహారం అందేలా చూడాలని అంగన్వాడీ టీచర్లకు సూచించారు ఈ సందర్భంగా ఏసీ డిపిఓ సత్యవతి సూపర్వైజర్ గ్రామ కార్యదర్శి సుజాత అంగన్వాడీ టీచర్లు నాగమణి ఉమారాణి గర్భిణీలు బాలింతలు తల్లులు హాజరయ్యారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి ధన్యవాదాలు తెలిపిన కేసముద్రం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వర్ రావు

ప్రజా గొంతుక/ కేసముద్రం/ సెప్టెంబర్( 19



కేసముద్రం మండలంలో ఇటీవలే కురిసిన భారీ వర్షానికి ముంపు గురైన ప్రాంతాల ప్రజలకి హామీ ఇచ్చిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు ఇచ్చిన మాట ప్రకారం వరద బాధితులకు 3 వేల రూపాయలు నిత్యవసర సరుకులు మరియు 10 వెయ్యిల రూపాయలు బ్యాంక్ అకౌంట్ లలో జమ చేసిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి సలహాదారులు శ్రీ వేం నరేందర్ రెడ్డి మహబూబాబాద్ శాసనసభ్యులుశ్రీ భూక్యా మురళీ నాయక్ ఎంపీ శ్రీ బలరాం నాయక్ డిసిసి అధ్యక్షులు శ్రీ జెన్నరెడ్డి భరత్ చందర్ రెడ్డి ధన్యవాదాలు తెలిపిన కేసముద్రం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వర్ రావు

## మైత్రి పీస్ ఇంటర్నేషనల్ బుద్ధ ఫౌండేషన్ పీస్ అవార్డు తీసుకున్న శ్రీ గద్దే నరహరి

ప్రజా గొంతుక ప్రతినిధి,కోరుట్ల




క్రమశిక్షణ అంకితభావం సామాజిక సేవా లాంటి పలు సేవ కార్యక్రమాలలో పాల్గొని అందరిచే మన్ననలు అందుకున్న మెట్పల్లి మండలం ఆత్మకూరు గ్రామానికి చెందిన విశ్వకర్మ శ్రీ గద్దే నరహరి చేసిన సేవలకు మైత్రి పీస్ ఫౌండేషన్ ఇంటర్నేషనల్ బుద్ధ పీస్ ఫౌండేషన్ 2024 గౌరవ శ్రీ సమ్మాన్ అవార్డును అందించి సత్కరించారు. హైదరాబాదులో మైత్రి పీస్ ఫౌండేషన్ ఇంటర్నేషనల్ బుద్ధ పీస్ 2024 అవార్డుల కార్యక్రమంలో కోరుట్ల నియోజకవర్గానికి చెందిన శ్రీ గద్దే నరహరి ఈ అవార్డు అందుకోవడం పట్ల జగిత్యాల, కోరుట్ల, మెట్పల్లి ప్రాంతంలోని ఆయన సన్నిహితులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ముమ్ముందు. శ్రీగద్దే నరహరి ఆయురారోగ్యాలతో మరెన్నో విజయాలు సాధించి సామాజిక సేవా రంగంలో తనదైన ముద్ర వేసుకోవాలని ఆకాంక్షించారు.

## ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం సమావేశం

ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం కరీంనగర్ జిల్లా మహిళా ప్రధాన కార్యదర్శిగా భూత్కూరి కాంత నియామకం
ప్రజా గొంతుక న్యూస్ / జమ్మికుంట టౌన్

ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో జరిగిన జిల్లా కమిటీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో సంఘం యొక్క విస్తరణ చేస్తూ జిల్లా మహిళా ప్రధాన కార్యదర్శిగా చొప్పదండి నియోజకవర్గం చెందిన బూత్కూరి కాంత నియమిస్తూ జిల్లా కార్యాలయంలో నియామకపత్రం జిల్లా అధ్యక్షుడు జేరిపోతుల మహేందర్ అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు జేరిపోతుల మహేందర్ మాట్లాడుతూ అంబేద్కర్ ఆలోచన విధానాన్ని ముందుకు తీసుకుపోవడంలో తన వంతు పాత్ర పోషించాలని, సంఘ నియమ నిబంధనలకు అనుకూలంగా కట్టుబడి పని చేస్తూ సంఘాన్ని బలోపేతం చేయడంలో తమ వంతు కీలక పాత్ర పోషించాలని సూచించారు. అంతే కాకుండా ఈ నిచ్చెన మెట్ల వ్యవస్థలో అణచివేయబడుతున్న కులాల తరఫున ప్రశ్నించే గొంతుకగా మన గళం వినిపించాలని అన్నారు. ఇట్టి కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పారునంది జలపతి , సంఘ నాయకులు కొయ్యడ మురళి, వేల్పుల అనూష, జాడి మల్లేశం, శారద, చెరుకు జనార్ధన్ , నాగభూషణం, బూత్కూరు విద్యాసాగర్ తదితరులు పాల్గొన్నారు.



## ద్విచక్ర వాహనంతో కరెంటు పోలును ఢీకొని ఓ వ్యక్తికి

# తీవ్ర గాయాలు

ప్రజా గొంతుక న్యూస్ / జమ్మికుంట టౌన్



కాల్వ శ్రీరాంపూర్ మండలం మీర్జంపేట గ్రామానికి చెందిన మంద సురేష్ అనే 27 సంవత్సరాల వ్యక్తి ఇల్లంతకుంట మండలం మర్రివాని పల్లి గ్రామ శివారులో తన ద్విచక్ర వాహనంతో కరెంటు పోలును ఢీకొనగా తీవ్ర గాయాల పాలయ్యాడు. మంద సురేష్ జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని కొత్తపల్లి గ్రామంలో గత కొంతకాలంగా కూలి పని చేసుకుంటూ తన భార్య పిల్లలతో నివాసముంటున్నాడు . కొత్తపల్లి నుండి తన స్వగ్రామమైన కాల్వ శ్రీరాంపూర్ మండలం మీర్జంపేట గ్రామానికి వెళ్తుండగా మార్గ మధ్యలో ఈ ప్రమాదం జరిగింది .గమనించిన స్థానికులు 108 కి ఫోన్ చేయగా 108 సిబ్బంది జమ్మికుంట ప్రభుత్వాసుపత్రికి తరలించారు .జమ్మికుంట ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెంట్ శ్రీకాంత్ రెడ్డి ప్రాథమిక చికిత్స నిర్వహించారు పరిస్థితి విషమంగా ఉండడంతో చికిత్స నిమిత్తం వరంగల్ ఏంజియంకు తరలించారు. కాగా ఈనెల 12వ తేదీన తన భార్య కనబడుటలేదని జమ్మికుంట పోలీస్ స్టేషన్లో మంద సురేష్ ఫిర్యాదు చేశారు.

## జర్నలిస్ట్ హౌసింగ్, వెల్ఫేర్ కమిటీ రాష్ట్ర కన్వీనర్ గా వల్లాల వెంకటరమణ.

ప్రజా గొంతుక న్యూస్, ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్: కే అనిల్ కుమార్.



ములుగు సెప్టెంబర్ 19: ఐజెయు అనుబంధ తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టుల సంఘం(టీయూడబ్ల్యూజే) జర్నలిస్ట్ హౌసింగ్, వెల్ఫేర్ కమిటీ రాష్ట్ర కన్వీనర్ గా వల్లాల వెంకటరమణ నియమితులయ్యారు. ఈ మేరకు సంఘం రాష్ట్ర అధ్యక్షులు విరహత్ అలీ ప్రకటించారు. హన్మకొండ జిల్లా శాయంపేట మండలం కొప్పుల గ్రామానికి చెందిన రమణ మూడు దశాబ్దాలకు పైగా జర్నలిజం వృత్తిలో కొనసాగుతున్నారు. జర్నలిస్టు సంఘంలో గతంలో ఉమ్మడి జిల్లా కార్యవర్గ సభ్యులుగా, సంయుక్త కార్యదర్శిగా, కోశాధికారిగా, నాలుగుసార్లు ప్రధాన కార్యదర్శిగా, రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా, జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షునిగా పనిచేసారు. వివిధ పత్రికల్లో, మీడియాలో పనిచేసిన రమణ ప్రస్తుతం మన తెలంగాణ దినపత్రిక ప్రత్యేక ప్రతినిధిగా కొనసాగు తున్నారు. తనను రాష్ట్ర కన్వీనర్ గా నియమించడం పట్ల మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాసరెడ్డి, సంఘం రాష్ట్ర అధ్యక్షుడు విరహత్ అలీ, ప్రధాన కార్యదర్శి రాంనారాయణ, ఇతర యూనియన్ పెద్దలకు రమణ కృతజ్ఞతలు తెలిపారు. అందరిని కలుపుకుని సంఘం అప్పగించిన బాధ్యతలను నిర్వహిస్తానని పేర్కొన్నారు. మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, యూనియన్ పెద్దల సహకారంతోజర్నలిస్టుల హౌసింగ్, సంక్షేమానికి పాటు పడతానని తెలిపారు. ఉమ్మడి జిల్లా నుంచి రాష్ట్ర కన్వీనర్ గా నియమితులైన రమణకు వివిధ సంఘాల బాధ్యులు, సీనియర్ జర్నలిస్టులు శుభాకాంక్షలు తెలిపారు.

## సొంత ఖర్చులతో రోడ్డు మరమ్మతులు చేయించిన

మండల అధ్యక్షుడు మూల ప్రేమ్ సాగర్ రెడ్డి.
ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి :





ఓదెల మండలం పెద్ద కొమిర గ్రామం నుండి భీమరపల్లి గ్రామం వరకు ఊర చెరువు కట్టపై సొంత ఖర్చులతో రోడ్డు మరమ్మతు పనులు నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మూల ప్రేమ్ సాగర్ రెడ్డి, ఈ సందర్భంగా చెరువు కట్టపై ఇరువైపులా ఉన్న ముళ్ళ పొదలను జెసిబి తో చదును చేయించి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రేమ్ సాగర్ రెడ్డి మాట్లాడుతూ,, రానున్న రోజుల్లో పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు సహకారంతో బీటి రోడ్డు నిర్మిస్తామని వారన్నారు. ఈ కార్యక్రమంలో ఓదెల మల్లికార్జున స్వామి దేవస్థానం డైరెక్టర్ రాపర్తి మల్లేష్ గౌడ్, మాజీ ఉపసర్పంచ్ గోలి లింగారెడ్డి, కొత్తిరెడ్డి రాజిరెడ్డి, జక్కుల వెంకటస్వామి ,రంగు మల్లేష్ గౌడ్. పబ్బ సంపత్ గౌడ్. పబ్బ రాములు గౌడ్. గోలి నాగరాజు. కోమల్ రెడ్డి. మిట్టపల్లి సారయ్య. ఓదెలు. తదితరులు పాల్గొన్నారు

## రైల్వే మాజీ ఉద్యోగి దారుణ హత్య...

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :

పెద్దపల్లి మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన రిటైర్డ్ రైల్వే ఉద్యోగి హత్యకు గురైన సంఘటన పెద్దపల్లి జిల్లా కొత్తపల్లిలో చోటు చేసుకుంది స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం కొత్తపల్లి గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ కలవేన సాయి కృష్ణ తండ్రి రిటైర్డ్ రైల్వే ఉద్యోగి ప్రతిరోజు తన పొలానికి నీళ్లు పెట్టడం కోసం వెళుతుండేవాడని అదే తరుణంలో కొత్తపల్లి నుండి, కొలనూరు గ్రామాల మధ్య గల రహదారిపై గురువారం రిటైర్డ్ రైల్వే ఉద్యోగి కలవీన రాజేశం ను గుర్తు తెలియని వ్యక్తులు హత్య చేశారని తెలిపారు స్థానికుల సమాచారం మేరకు పెద్దపల్లి ఏసీపి గజ్జి కృష్ణ, సిఐ ప్రవీణ్, ఎస్ఐ లక్ష్మణరావు లు సంఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు. మృతుడు కుమారుడు సాయి కృష్ణ కొత్తపల్లి మాజీ ఎంపీటీసీ. రెండు గ్రామాల మధ్య గల రహదారిపై హత్య జరగడం సంచలనంగా మారింది. హత్యకు గల కారణాలు తెలియాల్సి ఉంది.



## మేఘన్న అభయస్తంభరోసా మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం

వనపర్తి జిల్లా: ప్రజా గొంతుక



వనపర్తి జిల్లా కేంద్రంలో మెట్టుపల్లి 6 వ వార్డు లో మరణించిన రంగం నాగన్న కుటుంబానికి 5000 రూపాయలు ఆర్థిక సాయం అందజేసి వారి కుటుంబానికి అండగా ఉంటానని భరోసా ఇచ్చిన వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి వనపర్తి పట్టణంలో మెట్టుపల్లి 6 వ వార్డుకు చెందిన రంగం నాగన్న అనారోగ్యం బాగు లేక ఈరోజు మరణించడం జరిగింది వార్డుకు చెందిన జిల్లా యూత్ కాంగ్రెస్ సోషల్ మీడియా కన్వీనర్ నందిమల్ల చంద్రమౌళి వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి కి సమాచారం ఇవ్వగా ఎమ్మెల్యే ఆదేశాల మేరకు వనపర్తి పట్టణ అధ్యక్షులు చీర్ల విజయ చందర్ ద్వారా ఆర్థిక సాయం అందజేయడం జరిగింది రంగం కిష్టన్న రంగం చిన్నకృష్ణ రంగం మన్యం సుగురు శాంతన్న రెడ్యానాయక్ జయరాం నాయక్ రవీంద్ర నాయక్ రంగం బాలయ్య ఎం అంజి నందిమల్ల అఖిల్ చంద్ర సింగనమణి ఆంజనేయులు అందరు కలిసి మరణించిన రంగం నాగన్న మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి వారి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని భరోసా ఇవ్వడం జరిగింది

## ములుగు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు పైడాకుల అశోక్ జన్మదిన వేడుకలను ఘనంగానిర్వహించిన, ములుగు బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు వంగ రవి యాదవ్




ప్రజా గొంతుక న్యూస్, ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్: కే అనిల్ కుమార్.

ములుగు సెప్టెంబర్ 19: ములుగు జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్ అన్న జన్మదినం పురస్కరించుకొని, ములుగు ప్రభుత్వ దవాఖాన రోగులకు పండ్లు అందజేసి తర్వాత దవాఖాన ఆవరణలో మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ మహా అన్న దానానికి జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, సీనియర్ నాయకులు సహకరించి విజయవంతం చేసినందుకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, యూత్ నాయకులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అంగన్వాడి వ్యతిరేక నిర్ణయాలను ప్రభుత్వం విరమించుకోవాలి.ములుగు జిల్లా సీఐటీయూ కమిటీ

ప్రజా గొంతుక న్యూస్, ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్: కె అనిల్ కుమార్.

ములుగు సెప్టెంబర్ 19: జీవో నెం 10 ప్రకారం తక్కువ డబ్బులు చెల్లించి, ఇంటికి పంపించే నిర్ణయాన్ని రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ఉపసంహరించు కోవాలని, కాంగ్రెస్ ప్రభుత్వం ఐసిడిఎస్ మంత్రి , ఐసిడిఎస్ డైరెక్టర్ ఇచ్చిన హామీల ప్రకారం రిటైర్మెంట్ బెనిఫిట్స్ అంగన్వాడి టీచర్లకు 2 లక్షలు, హెల్పర్లకు లక్ష రూపాయలు, పెన్షన్, విఆర్ఎస్ సౌకర్యం కల్పిస్తూ కొత్త జీవోను తక్షణమే విడుదల చేయాలని, వరంగల్ జిల్లా ఆర్జ్యా తండాలో మూడవ తరగతి ప్రారంభం తక్షణమే ఆపాలని, వేతనాల చెల్లింపు తదితర సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఈరోజు 19.9.2024 న తెలంగాణ అంగన్వాడీ టీచర్స్%డ% హెల్పర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో ములుగు జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ గారిని, డి డబ్ల్యు ఓ శిరీష గారిని కలిసి వినతి పత్రాలు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కే సరోజన, కే సమ్మక్క, మాట్లాడుతూ మంత్రిని అధికారులను కలిసిన ప్రతీసారి రిటైర్మెంట్ బెనిఫిట్స్ పెంచుతూ కొత్త జీవో తొందరలో ఇస్తామని అంటున్నారు కానీ, ఆచరణలో జీవో చాలా ఆలస్యం అవుతుందని, అటు ఉద్యోగం నుండి తొలగించబడి జీతాలు రాక, ఇటు పెంచిన రిటైర్మెంట్ బెనిఫిట్స్ రాక 65 సంవత్సరాలు నిండి ఇంటికి వెళ్ళిన అంగన్వాడీ టీచర్స్, హెల్పర్స్ తీవ్రమైన ఆందోళన చెందుతున్నారని అన్నారు. కొత్త జీవో వస్తదని అందరూ ఎదురు చూస్తున్న క్రమంలో మళ్లీ పాత జీవో నెం 10 ప్రకారం తక్కువ డబ్బులు అకౌంట్ లో పడటంతో అంగన్వాడీ టీచర్స్, హెల్పర్స్ ఆందోళన చెందుతున్నారని అన్నారు. మినీ వర్కర్ల డబ్బులు పెండింగ్లో ఉన్నాయని కొన్ని నెలలు సగం డబ్బులు పాత జీతమే వస్తుందని ఈ సమస్యను పరిష్కరించాలని అన్నారు. అట్లాగే వరంగల్ జిల్లా ఆర్జ్యా తండాలో మూడవ తరగతి ప్రారంభిస్తామని అధికారులు చెబుతున్నారని, దీనివల్ల ఐసిడిఎస్ నష్టపోతుందని, ప్రత్యామ్నాయ టీచర్ను పెట్టడం వలన అంగన్వాడీల ఉపాధికి నష్టం వస్తుందని ఈ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ %డ% హెల్పర్స్ యూనియన్ సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పద్మరాణి, ధనలక్ష్మి, సరిత,సూరమ్మ, భాగ్యలక్ష్మి, నిర్మల, లక్ష్మికాంత, సుభద్ర, లత,నిర్మల,దీప తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థులతో స్వచ్ఛతపై మానవహారం..

ప్రజా గొంతుక న్యూస్ / జమ్మికుంట టౌన్



జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని ప్రభుత్వ బాలుర పాఠశాలలో స్వచ్ఛత హీ సేవ కార్యక్రమంలో స్వచ్ఛతపై స్కూల్ విద్యార్థులతో శ్రమదానం కార్యక్రమం నిర్వహించి, విద్యార్థులతో స్వచ్ఛతపై విద్యార్థులతో మానవహారం నిర్వహించారు. మునిసిపల్ అధికారి హెల్త్ అసిస్టెంట్ మహేష్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు కూడా పరిశుభ్రత కోసం మీరు మరియు మీ కుటుంబ సభ్యులతో, మీ ఇంటి పక్కల వారితో కలిసి ఇంటి పరిసరాలను శుభ్రం చేసుకుంటే అనారోగ్యాల భారిన పడకుండా రక్షించుకోవచ్చు అని అయన పలు సూచనలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ శ్రీకాంత్, పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## సంగారెడ్డి జిల్లా మున్నూరు కాపుల ఇంచార్జ్‌గాకల్లూరి హనుమంతరావు

శివంపేట. ప్రజా గొంతుక న్యూస్,సెప్టెంబర్ 19:



తెలంగాణ రాష్ట్ర మున్నూరు కాపు సంఘం ఉపాధ్యక్షులుగా కొనసాగుతున్నటువంటి మెదక్ జిల్లా శివంపేట మండలం ఏదుల్లాపూర్ గ్రామానికి చెందిన కల్లూరి హనుమంతరావు సంగారెడ్డి జిల్లా మున్నూరు కాపు సంఘం ఇన్చార్జిగా బాధ్యతలను గురువారం రోజున పుట్టం పురుషోత్తమరావు కన్వీనర్ ఆపెక్ కౌన్సిల్ ఇచ్చిన ఆదేశాల మేరకు అదనపు బాధ్యతలుగా సంగారెడ్డి జిల్లా మున్నూరు కాపు సంఘం ఇన్చార్జిగా బాధ్యతలను స్వీకరించడం జరిగింది. మున్నూరు కాపుల అభివృద్ధికి కృషి చేస్తానని కల్లూరి హనుమంతరావు తెలిపారు.

## క్రమశిక్షణ పట్టుదలతో నే ఉన్నత శిఖరాలకు

రవి కుమార్ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ కోర్ట్ న్యాయమూర్తి.....
వనపర్తి జిల్లా :ప్రజా గొంతుక



విద్యార్థులు, క్రమశిక్షణ పట్టుదలతోనే ఉన్నత శిఖరాలకు చేరుకుంటారని వనపర్తి జూనియర్ సివిల్ కోర్టు ప్రధాన న్యాయమూర్తి బి. రవికుమార్ అన్నారు. గురువారం వనపర్తి లోని తెలంగాణ మైనార్టీ బాలికల జూనియర్ కళాశాలలో లోక్ అదాలత్ సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు చట్టాలపై అవగాహన సదస్సు జరిగింది .ఈ సదస్సుకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. విద్యతో పాటు దేశభక్తి, సేవ భావము అలవర్చుకోవాలని సూచించారు. వివేకానందుని లాంటి గొప్ప వారిని స్ఫూర్తిగా తీసుకోవాలని సూచించారు. హక్కులతో పాటు బాధ్యతలను నిర్వర్తించాల్సిన అవసర విద్యార్థులు యువతులపై ఉందన్నారు. సమాజ హితమే లక్ష్యంగా పనిచేయాలని చెప్పారు. పిల్లలను సన్మార్గంలో నడిపించాల్సిన బాధ్యత తల్లిదండ్రులు, ఉపాధ్యాయులపై ఉందన్నారు. చిన్నప్రాయంలోనే చట్టాలపై అవగాహన పెంపొందించుకోవాలన్నారు. ఈ సందర్భంగా పలువురు న్యాయం వాదులు మహిళా చట్టాలు, సైబర్ నేరాలు, వినియోగదారుల చట్టం తదితర చట్టాలను వివరించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. డిఫెన్స్ కౌన్సిల్ జి. ఉత్తరయ్య, శ్రీదేవి ,సఖి కేంద్రం లీగల్ కౌన్సిల్, న్యాయవాద సంఘం వైస్ ప్రెసిడెంట్ డి.కృష్ణయ్య ,న్యాయవాది నరేందర్ బాబు, కళాశాల ప్రధానాచార్యులు హవిలా రాణి, తెలంగాణ మైనార్టీ బాలుర జూనియర్ కళాశాల ప్రధానాచార్యులు శ్రీధర్, అధ్యాపకులు విద్యార్థులు లోక్ అదాలత్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన

# నల్లగొండ జిల్లా ఎమ్మెల్సీ.

(ప్రజా గొంతుక న్యూస్) సెప్టెంబర్ 19 :నాగార్జున సాగర్ నియోజక వర్గం ప్రతినిధి :బీషేక్ షాకీర్



నల్లగొండ జిల్లా:మిర్యాలగూడ పట్టణంటి.యన్.ఆర్ గార్డెన్స్ నందిపాడ్ నందు.మిర్యాలగూడ వాస్తవ్యులు.నిడమానూరు పోలీస్ స్టేషన్ అసిస్టెంట్ సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ఏ ఎస్ ఐ కోడిరెక్క జోజి కుమారుడు సృజన్ కుమార్ – ఐశ్వర్య దీప్తి వివాహ మహొత్సవానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన నల్లగొండ జిల్లా శాసనమండలి సభ్యులు యం.సి కోటిరెడ్డిఎమ్మెల్సీ తో పాటు.న్యాయవాది జిల్లేపల్లి శ్రీనివాస్ చారి, ధన్ పాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీలోఉనికి కోసం పాకులాడుతున్న మాజీ ఎమ్మెల్యే

తప్పు చేస్తున్న వాళ్లను సమర్థించడం సిగ్గుచేటుకాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు దూదిపాల బుచ్చిరెడ్డి

ప్రజా గొంతుక ప్రతినిధి : శాయంపేట 19/09



హనుమకొండ జిల్లా శాయంపేట మండలంలో బీఆర్ఎస్ పార్టీలో రాజకీయంగా తన ఉనికిని చాటుకోవడానికి భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి పాకు లాడుతున్నారని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు దూదిపాల బుచ్చిరెడ్డి ఎద్దేవా చేశారు. మండలంలోని ప్రగతిసింగారం గ్రామంలో ఇటీవల గణేశుడి శోభాయాత్రలో కాంగ్రెస్, బీఆర్ఎస్ నాయకుల మధ్య జరిగిన ఘర్షణపై బుధవారం హనుమకొండలో మాజీ ఎమ్మెల్యే చేసిన వ్యాఖ్యలకు వ్యతిరేకంగా కాంగ్రెస్ నాయకులు మండల కేంద్రంలో నిరసన తెలిపారు. అనంతరం బుచ్చిరెడ్డి మాట్లాడుతూ నిమజ్జనంలో జరిగిన చిన్న ఘటనను రాద్ధాంతం చేసి, గొడవలు సృష్టించారని, దీనిపై పోలీసులు ఇరువర్గాలపై కేసులు నమోదు చేశారని అన్నారు. ఈ విషయంపై మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. పోలీసులు అధికార పార్టీ నాయకుల కనుసైగల్లో పనిచేస్తే కాంగ్రెస్ నాయకుల పై కేసులు ఎందుకు నమోదు అవుతాయో గుర్తించాలని అన్నారు. మాజీ ఎమ్మెల్యే అధికారంలో ఉండగా మైలారం గ్రామంలో గ్రామ పంచాయతీలో వినాయకుడిని ప్రతిష్టిస్తే అధికార బలంతో పోలీసులతో లాఠీచార్జి చేయించి నవరాత్రులు పూర్తికాకుండానే నిమజ్జనం చేయించి పోలీసులు మిమ్మల్ని సంతృప్తిపరిచారా అని ప్రశ్నించారు. మండలంలో దళిత బంధు పథకం ఇప్పిస్తామని దళితుల వద్ద తాజా మాజీ ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డి లక్షల్లో వసూళ్లకు పాల్పడ్డాడని, ఈ క్రమంలో ఓ దళితుడి వద్ద లక్ష తీసుకొని అడ్డంగా దొరికిపోయిన మాజీ ఎంపీపీని సమర్థిస్తున్నారా అని సూటిగా ప్రశ్నించారు. మాజీ ఎంపీపీ పెద్దకోడేపాక, ప్రగతి సింగారం, కొత్తగట్టు సింగారం గ్రామాలలో పనులు చేయకుండా ఇంజనీరింగ్ అధికారులను బెదిరించి అవినీతికి పాల్పడ్డాడని, ఎంపీటీసీలు అప్పటి జడ్పీ చైర్పర్సన్ గండ్ర జ్యోతి, ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డికి ఫిర్యాదు చేస్తే తప్పు చేయని వారు ఎవరు ఉన్నారు అని వ్యాఖ్యానించిన మీరు నేడు మాట్లాడడం దెయ్యాలు వేదాలు వల్లించినట్లుగా ఉందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, పోలీసులపై నిందలు వేస్తే సహించేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పరకాల మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మారేపల్లి రవీందర్, మాజీ చైర్మన్ పోలేపల్లి శ్రీనివాసరెడ్డి, నాయకులు చిందం రవి, వైనాల కుమారస్వామి, బోనపల్లి రఘుపతి రెడ్డి, దుబాసి కృష్ణమూర్తి, నిమ్మల రమేష్, వైద్యుల వెంకటరాజు రెడ్డి, శానం కుమారస్వామి, చిట్టి రెడ్డి జంగారెడ్డి, నిమ్మల రమేష్, మోరే శ్రీను, కందగట్ల రవి, లడే రాజ్ కుమార్, బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బోయి భీమన్న113 వ జయంతి

మహానీయుల స్ఫూర్తివేదిక రాష్ట్ర చైర్మన్ ప్రజావాగ్గేయకారుడు రాజారాం ప్రకాష్.........

ప్రకృతి జిల్లా: ప్రజా గొంతుక



వనపర్తి జిల్లా కేంద్రంలోని పాలిటెక్నిక్కళాశాలలోన గురువారం రోజుఉపాధ్యాయుడు ,రచయితకవి,నాటకకర్త ,దార్శనికుడు డాక్టర్ బోయి భీమన్న 113,వ జయంతినీ మహనీయుల స్ఫూర్తి వేదిక ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు మహానీయుల స్ఫూర్తివేదిక రాష్ట్ర చైర్మన్ ప్రజావాగ్గేయకారుడు రాజారాంప్రకాష్ మాట్లాడుతూ ఉపాధ్యాయుడు మరియు సంఘసంస్కర్త స్వాతంత్ర్య సమరయోధుడు మరియు పాత్రికేయుడు సామాజిక చైతన్యాన్ని రగిలించేటట్టి రచనలు చేసినా అభ్యుదయ వాది పద్య ,గేయ, నవల, నాటక, రచయిత దళిత పాలేరు ఇంట పుట్టిన పండిత పామరడు డాక్టర్ బోయి భీమన్న అత్యద్భుత శృంగార కావ్యాన్ని రచించిన గొప్ప రచయిత మహాకవి కళాప్రపూర్ణ పద్మభూషణ్ పద్మశ్రీడాక్టర్ బోయి భీమన్న. హరిజనులు అర్యులే అనే విషయాన్ని ప్రతిపాదించి నొక్కివక్కాణించినారు సామాజిక చైతన్యాన్ని రగిల్చి సాహిత్యాన్ని నాడు సుసంపన్నం చేసిన రచయిత గుడిసెలు కాలిపోతున్నాయి గ్రంథానికి కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డును నాడు దక్కించుకున్న ప్రతిభాశాలి బోయి భీమన్న ఉగాదులు ,అంబేద్కర్ సుప్రభాతం, పంచమ స్వరం, కూలి రాజు, రాగోదయం, కూలి శతకం, పిల్లి శతకం, పాలేరు నాటకం, మొదలైన 70 గ్రంథాలను రాసిన జ్ఞాన పిపాసి డాక్టర్ బోయి భీమన్న అంబేద్కర్ రచనలు కొన్నింటిని తెలుగులోకి అనువదించారు ఆకాశవాణిలో నాటకాలను గేయాలను బావ గీతాల్ని ప్రసారం చేశారు మారుమూల పల్లెల్లో దళిత బహుజన వర్గాలను తన సాహిత్యం ద్వారా చైతన్యం చేసిన గొప్ప వ్యక్తి,కవి భీమన్న పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం డాక్టర్ బోయి భీమన్న పేరుతో ఒక సాహిత్య పీఠాన్ని ఏర్పాటు చేసి వీరి రచనలను ప్రచురించి సమాజం హితం కోసం నాడు అందించారు వీరి రచనలు ఎందరికో ఆదర్శం కత్తి కన్నా కలం మిన్న చెప్పిన గొప్ప వ్యక్తి డాక్టర్ బోయి భీమన్న ఈ కార్యక్రమంలో కవిపండితుడు బూరోజు గిరిరాజాచారి పాల్గొని సాహిత్య భాస్కరుడు బోయి భీమన్న గురించి మాట్లాడారు కవి శ్రేష్టుడు వ్యాఖ్యాత డాక్టర్ నాయకంటి నరసింహ శర్మ మండ్లదేవన్న నాయుడు తెలంగాణ వాల్మీకి సంఘం ఉమ్మడి జిల్లా కన్వీనర్గంధం నాగరాజు వనపర్తిజిల్లా ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ కమిటీ సభ్యుడు ప్రజా గాయకుడు బాలేమియ కళాకారుడు పానుగంటి యేసోఫ్ విశ్వబ్రాహ్మణ సంఘం జిల్లా అధ్యక్షుడు పరమేశ్వరా చారి,మాధవాచారి, సత్యం చారి మొదలగువారు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

# ఏఎన్ఎంలకుఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చాలి

సెకండ్ ఏఎన్ఎం లను పర్మనెంట్ చేయాలి

తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి సురేష్

మహమ్మదాబాద్ సెప్టెంబర్ 19




కాంగ్రెస్ ప్రభుత్వం ఏఎన్ఎం లకు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని రెండో ఏ ఎన్ యం లను తక్షణమే పర్మనెంట్ చేయాలని తెలంగాణ మెడికల్ కాంట్రాక్టు ఎంప్లాయిస్ యూనియన్ (ఏఐటీయూసీ)రాష్ట్ర కార్యదర్శి పి.సురేష్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం మహమ్మదాబాద్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఏఐటీయూసీ ఆధ్వర్యంలో సందర్శించి రెండో ఏఎన్ఎంల సమస్యలపై సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా పి.సురేష్ మాట్లాడుతూ ఎలాంటి భద్రతకు నోచుకోకుండా సేవలు అందిస్తున్నసెకండ్ ఏఎన్ఎంలు వైద్య ఆరోగ్య రంగంలో ప్రముఖ పాత్రపోషిస్తున్నారని,ప్రజలందరికీ ప్రభుత్వ వైద్యం అనే ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా గ్రామ గ్రామాన రేయింబవళ్ళు శ్రమిస్తూ ప్రజలకు ఆరోగ్యశాఖకు వారధిగా ఉన్నారని అన్నారు. గత ప్రభుత్వం ఏఎన్ఎంలను పట్టించుకోలేదు కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే ఏఎన్ఎం లను పర్మనెంట్ చేస్తామని మాట ఇచ్చారని గుర్తు చేశారు కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ పద్ధతుల్లో పనిచేస్తున్న ఉద్యోగులకు సిబ్బందికి ఉద్యోగ భద్రత తోపాటు వారి సంక్షేమానికి పెద్దపేట వేస్తామని మాట ఇచ్చారని అన్నారు. సెకండ్ ఏ ఎన్ యం ల సమ్మె కాలంలో ఇచ్చిన హామీలను ఇప్పటివరకు అమలు చేయలేదని ప్రభుత్వానికి గుర్తు చేశారు . మానవత దృక్పథంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకొని సెకండ్ ఏఎన్ఎం లను వెంటనే పర్మనెంట్ ఉద్యోగులుగా గుర్తించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మహమ్మదాబాద్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం రెండో ఏఎన్ఎంలు గిరిజ రెడ్డి, కొండమ్మ,నిర్మల, కవిత, శోభ తదితరులు పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారానికి నా వంతు కృషి చేస్తా..

## మా సమస్యలు పరిష్కరించండి సారు..

## ఊరి సమస్యలు పరిష్కరించాలని ప్రణవ్ కు వినతి..



ప్రజా గొంతుక న్యూస్/ జమ్మికుంట టౌన్



పోతిరెడ్డిపేట గ్రామానికి సంభందించి సమస్యలు ఉన్నాయని తన దృష్టికి వచ్చాయని,సమస్యల పరిష్కారానికి నా వంతు కృషి చేస్తానని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు.హుజురాబాద్ నియోజకవర్గ పరిధిలో ఉన్న పలు గ్రామాల్లో ఆయన వివిధ శుభకార్యాలకు,పరామర్శలకు వెళ్లారు.పోతిరెడ్డిపేట గ్రామానికి వెళ్లిన ప్రణవ్ అక్కడి గ్రామస్తులు తమ సమస్యలు పరిష్కరించాలని కోరారు.గ్రామములోని వివిధ కులసంఘాలకు చెందిన నాయకులు ప్రణవ్ ను కలిశారు.గ్రామంలోని సమస్యలను ప్రణవ్ కు వివరిస్తూ ప్రతీచోటుకి ఆయన్ని తీసుకెళ్ళారు.గ్రామం నుండి కనపర్తి వరకు తారు రోడ్డు నిర్మించాలని,ప్రమాదకరంగా ఉన్న బావికి ప్రహరీ గోడ నిర్మించాలని కోరారు.గ్రామములో అతి పురాతనమైన శివాలయం పునర్నిర్మాణం చేస్తున్న సందర్భంగా ఆలయానికి సహాయం చేయవలసిందిగా వారు కోరారు,కోరిన వెంటనే తన వంతు సహాయం చేస్తానని చెప్పారు.ఎస్సీ కాలనీలో రోడ్డు సరిగా లేవని వానాకాలం సమయంలో ఇబ్బందులు పడుతున్నామని కాలనీకు సీసీ రోడ్ మంజూరు చేయాలని కోరారు.అనంతరం గ్రామములో టీడీపీ సీనియర్ నాయకుడు పుల్లా చారి అనారోగ్యంతో బాధపడుతుండగా వారి ఇంటికి వెళ్లి పరామర్శించారు.

# సాధారణ ప్రసవాలను ప్రోత్సహించాలి

జిల్లా కలెక్టర్ హనుమంతు కే.జెండగే

ప్రజా గొంతుక/ ఆలేరు నియోజకవర్గం ప్రతినిధి/ బొమ్మలరామారం



సాధారణ ప్రసవాల పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ హనుమంత్ కే జెండగే అన్నారు. గురువారం మండలంలోని ప్రాథమిక ఆరోగ్యాన్ని సందర్శించి పేషెంట్లకు అందుతున్న వైద్య సేవలను గురించి తెలుసుకున్నారు. పేషెంట్లకు అందించే మందుల స్టాక్ వివరాలను, రిజిస్టర్లను పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రజలను సాధారణ ప్రసవాలకు ప్రోత్సహించాలని అందుకోసం క్షేత్రస్థాయిలో అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని తెలిపారు. అలాగే సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అవసరమైన చోట ఇంటింటి జర సర్వే చేయాలని వైద్యాధికారి సుమలతకు సూచించారు. అనంతరం మండల కేంద్రంలోని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్యాంకులో రైతు రుణమాఫీ వివరాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ శ్రీనివాసరావు, ఎంపీడీవో రాజా త్రివిక్రమ్, మండల వ్యవసాయ అధికారులు, డాక్టర్లు వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 21న చలో హైదరాబాద్....

సిపిఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు



ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట: తెలంగాణ సాయుధ పోరాటాల 76వార్షికోత్సవాల వేడుకలు రావి నారాయణరెడ్డి ఆధ్వర్యంలో లోటస్ పాండ్ బంజారాహిల్స్ లో జరుగుతున్నాయని సూర్యాపేట జిల్లా నుంచి జిల్లా ముఖ్య నాయకులు అధిక సంఖ్యలో పాల్గొనాలని సిపిఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. గురువారం జిల్లా కేంద్రంలో కామ్రేడ్ ధర్మబిక్ష%శీ% భవన్లో ప్రకటనలో తెలిపారు. కమ్యూనిస్టులు సారథ్యంలో సామాన్య ప్రజలు బ%శీ%దూకులు చేత బట్టి సాగించిన సమరభేరి తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం అని అన్నారు. ఈ పోరాట స్ఫూర్తి ఎప్పుడు తెలంగాణ ప్రజల గుండెల్లో తిరుగుబాటు చైతన్య రగిలిస్తూనే ఉంటుందని ఆయన అన్నారు. తెలంగాణ సాయుధ పోరాట చరిత్రను పాఠ్య పుస్తకాలలో చేర్చాలని సాయుధ పోరాటంలో అమరులైన వీరులకు స్మృతి చిహ్నాన్ని ఏర్పాటు చేయాలని కోరారు. సాయుధ పోరాట చరిత్రను వక్రీకరిస్తున్నారని మతోన్మాద కుట్రలను తిప్పి కొట్టాలని ఆయన పిలుపునిచ్చారు. హైదరాబాదులో జరిగే తెలంగాణ సాయుధ పోరాట 76వ వార్షికోత్సవాలను జిల్లా ముఖ్య నాయకులు అధిక సంఖ్యలో పాల్గొనాలని ఆయన తెలియజేశారు.

# మృతి చెందిన మిత్రుడి కుటుంబానికి అండగా తోటి మిత్రులు

ప్రజా గొంతుక/ఆలేరు నియోజకవర్గం ప్రతినిధి/ బొమ్మలరామారం



మండలంలోని మర్యాల గ్రామానికి చెందిన గంజి మురళి ఇటీవల గుండెపోటుతో మరణించారు. మురళికి భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు మురళి ది పేద కుటుంబం కావడంతో అతనితో చదువుకున్న పదోతరగతి మిత్రులు ఎవరికి తోచిన విధంగా వారు సహాయం చేసిమొత్తం 80 వేల రూపాయలను వారి కుటుంబ సభ్యులకు అందించారు ఈ నగదును పిల్లల విద్య, వైద్య అవసరాలకు ఉపయోగించాలని భవిష్యత్?లో అవసరమైతే మరికొంత సహాయ సహకారాలను అందిస్తామని ఆ కుటుంబానికి భరోసా కల్పించారు.ఈ కార్యక్రమంలో పాండాల శేఖర్ గౌడ్, చీర సత్యనారాయణ,పక్కీరు శశిధర్ రెడ్డి,ప్యారారం రాములు,సిలువేరు శ్రీనివాస్, బండ శ్రీశైలం, కోకలకొండ గణేష్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# పీసా చట్టం మరియు ట్రైబల్ యాక్ట్ సెక్షన్ 1/70 అమలు చేయాలని గవర్నర్ కి వినతి పత్రం అందజేసిన

బిజెపి ఎస్టి మోర్చా రాష్ట్ర అధ్యక్షులు ౧-డాక్టర్ కళ్యాణ్ నాయక్

ప్రజా గొంతుక డెస్క్ సెప్టెంబర్19



కొమురం భీమ్ అసిఫాబాద్ జిల్లాలో మహిళలపై అత్యాచారాలు, దాడులు, అక్కడ నివసిస్తున్న గిరిజనులపై పోలీసుల అక్రమ కేసులు అదేవిధంగా ట్రైబల్ యాక్ట్ లోని సెక్షన్ 1/70 ప్రకారం ట్రైబల్స్ మాత్రమే ఏజెన్సీ ఏరియాలలో నివాసం ఉండాలి, కానీ ఆ జిల్లాలో 100 కి పైగా నాన్ - ట్రైబల్స్ కుటుంబాలు నివాస ప్రాంతాలు ఏర్పాటు చేసుకొని వ్యాపార కార్యకలాపాలు సాగిస్తున్నారన్ని తెలంగాణ రాష్ట్ర గవర్నర్ శ్రీ జిష్ణు దేవ్ వర్మ కి బిజెపి ఎస్టీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ కళ్యాణ్ నాయక్ తో పాటు , ప్రధాన కార్యదర్శి రవి నాయక్ బానోత్ జ్యోతి నాయక్ , అనూష, వినతిపత్రం అందజేశారు.డాక్టర్ కళ్యాణ్ నాయక్ అందించిన వినతి పత్రం స్వీకరించిన అనంతరం గవర్నర్ సానుకూలంగా స్పందించి కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలోని గిరిజనులకు వెంటనే న్యాయం చేయాలని, పీసా చట్టం అమలు చేయాలని ప్రభుత్వానికి ఆదేశించారు. ఈ కార్యక్రమానికి డాక్టర్ కళ్యాణ్ నాయక్ తోపాటు, బానోత్ జ్యోతి నాయక్ , బిజెపి ఎస్టీ మోర్చా రాష్ట్ర పదాధికారులు పాల్గొన్నారు.

# ముసాయిదా ఓటర్ల జాబితాపై అఖిలపక్ష సమావేశం



ప్రజా గొంతుక/ ఆలేరు నియోజకవర్గం ప్రతినిధి/ బొమ్మలరామారం

మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో గురువారం రాష్ట్ర ఎన్నికల సంఘం నోటిఫికేషన్ ముసాయిదా ఓటర్ల జాబితా పై అఖిలపక్ష సమావేశం నిర్వహించారు. ఎంపీడీవో రాజా త్రివిక్రమ్ అఖిలపక్ష నాయకులకు వార్డు వారిగా ఓటర్ జాబితా గురించిన పూర్తి సమాచారం అందించారు. ఈ సమావేశంలో అధికారులు ఎంపీడీవో రాజా త్రివిక్రమ్, ఎంపీఓ శ్రీమాలిని అఖిలపక్ష నాయకులు బైసు రాజేష్, అన్నేమైన వెంకటేష్,రాకల శ్రీశైలం,పోలగోని వెంకటేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# 48.8 క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టివేత...

జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి రాజేందర్

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :

మంథని మండలం నాగారం గ్రామంలో అక్రమంగా తరలిస్తున్న 48.8 క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టుకున్నామని జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి రాజేందర్ తెలిపారు.బుధవారం అర్థరాత్రి సమయంలో సివిల్ సప్లైస్ కమిషనర్ కార్యాలయ ఓఎస్డి ప్రభాకర్ రెడ్డి పక్కా సమాచారంతో మంథని మండలం నాగారం గ్రామంలో ఎన్ఫోర్స్మెంట్ సిబ్బందితో కలిసి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి రాజేందర్ మాట్లాడుతూ, మంథని మండలం నాగారం గ్రామంలో మిని డిసిఏం వ్యాన్ లో అక్రమంగా తరలిస్తున్న 48.8 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని తనిఖీల్లో పట్టుకోవడం జరిగిందని అన్నారు.48.8 క్వింటాళ్ల రేషన్ బియ్యం, మినీ డీసీఎం వ్యాన్ లను సీజ్ చేయడం జరిగిందని అన్నారు. ఫీజ్ చేసిన రేషన్ బియ్యాన్ని ఎం.ఎల్.ఎస్ పాయింట్ మంతనికి తరలించామని, డీసీఎం వ్యాన్ ను మంథని పోలీస్ స్టేషన్లో అప్పగించడం జరిగిందని పౌరసరఫరాల అధికారి తెలిపారు. వాహనం యజమాని, డ్రైవర్, అక్కడ పనిచేస్తున్న ఇతర లేబర్ పై తెలంగాణ రాష్ట్ర ప్రజా పంపిణీ వ్యవస్థ నియంత్రణ ఉత్తర్వులు 2016 ప్రకారం పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేయడం జరిగిందన్నారు.వీటి విలువ 2.78 లక్షల విలువ ఉంటుందనీ తెలిపారు.ఈ తనిఖీలలో ఎన్ఫోర్స్మెంట్ సంబంధిత అధికారులు, తదితరులు జిల్లా పౌర సరఫరాల అధికారి వెంట ఉన్నారు.

## పిల్లుట్ల గ్రామంలో వినాయక నిమర్జనంలో గొడవ.

శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, సెప్టెంబర్ 19 :

మెదక్ జిల్లా.శివంపేట మండలం, పిల్లుట్ల గ్రామం లోని సిద్ది వినాయక యూత్ ఆధ్వర్యంలో పెట్టిన గణపతి విగ్రహం నిమజ్జనం బుధవారం రోజున రాత్రి 8.00 గంటల సమయంలో సిద్ది వినాయక యూత్ సభ్యులు నిర్వహించుతుండగా అదే గ్రామానికి చెందిన రెండు వర్గాల వారు గొడవలు పడి కొట్టుకోగ ఇరు వర్గాల వారి పై శివంపేట పోలీస్ వారు కేసులు నమోదు చేసి దర్యాప్తు చేయనైనది.

# మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం అందజేసిన నవీన్ గుప్త.



శివంపేట.ప్రజా గొంతుక న్యూస్, సెప్టెంబర్ 19 :

మెదక్ జిల్లా. శివంపేట మండలం, ఉసిరికపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు కుందేనపల్లి సాదేవులు తల్లి కుందేనపల్లి సాలమ్మా చనిపోయిన కారణంగా గురువారం రోజున శివంపేట మండలం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పులిమామిడి నవీన్ గుప్తా ఆర్థిక సహాయంగా 5000 రూపాయలు ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో సత్యా గౌడ్, బిక్షపతి గౌడ్, కమ్మరి లక్ష్మీనారాయణ, రామచంద్రం గౌడ్, సోమన్న గారి చంద్రశేఖర్ గౌడ్, ఎస్ లింగం, కే బాలేష్, నర్సింగరావు, కే కృష్ణ, కే బాల నరసయ్య, కే ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ములుగు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు అశోక్ అన్న జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన గోవింద రావుపేట మండల కాంగ్రెస్ మహిళా నాయకురాల్లు

ప్రజా గొంతుక న్యూస్, ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్: కె అనిల్ కుమార్.



ములుగు సెప్టెంబర్ 19: ములుగు జిల్లా, గోవిందరావు పేట మండల కేంద్రంలో, మహిళా కాంగ్రెస్ ఆధ్వర్యంలో ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడాకుల అశోక్ జన్మ దినోత్సవం సందర్భంగా, మహిళా కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు మద్దాలి నాగమణి కేకు కట్ చేసి, అశోక్ అన్న కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

ఈ సందర్భముగా నాగమణి మాట్లాడుతూ, మానవతా దృక్పథంతో, సామాజిక స్పృహతో ప్రజలకు చేరువై, అనతి కాలంలోనే కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షులుగా పట్టాభిషిక్తుడై, ప్రజల హృదయాలను గెలుచుకుని, తన మంచితనంతో ప్రజల అభిమానాన్ని గెలుచుకుని, అభిమాన నాయకుడ య్యాడనీ అన్నారు. సీతక్కకు కష్టాల్లో వెన్నంటి తోడుగా నిలిచి, నీతి, నిజాయితీ, నిబద్ధతతో నిఖార్సైన నాయకుడిగా పేరు గాంచి ప్రతి ఒక్కరికీ అభిమాన నాయకుడయ్యారని అన్నారు. అశోక్ అన్న ఇలాంటి మరెన్నో పుట్టిన రోజు కార్య క్రమాలు చేసుకోవాలని, నిండు, నూరేళ్ళు ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో ఉండాలని, ఇంకా మరెన్నో సామాజిక కార్యక్రమాలు చేస్తూ, సేవా భావంతో ముందుకు సాగాలని ఆకాంక్షిస్తు, మరొకసారి అశోక్ గారికి మండల మహిళా కాంగ్రెస్ తరుపున జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తు న్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో తోకల అహల్య, గోపిదాసు వజ్రమ్మ, కట్ల ప్రమీల, మాజిత, రుచిత, మణెమ్మ, కొమ్మరాజు నాగమణి, సమ్మక్క, లక్ష్మి, చిట్టెమ్మ, ఇమ్మడి విజయ, తులసి, గోల్కొండ విజయ తదితర నాయకులు పాల్గొన్నారు.

## ములుగు జిల్లా కేంద్రంలోని మినీ ట్యాంక్ బండ్ పరిశీలించిన జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్.ఐఏఎస్

ప్రజా గొంతుక న్యూస్, ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్: కె అనిల్ కుమార్.



ములుగు సెప్టెంబర్ 19: ములుగు జిల్లా కేంద్రంలోని మినీ ట్యాంక్ బండ్ ముందస్తుగా బతకమ్మ పండుగ సంబరాలు ఆడ బిడ్డలకు ముందస్తుగా సంబరాలు జరిపే స్థలాన్ని, ట్యాంక్ బండ్ ను జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ పర్య వేక్షించారు.

ట్యాంక్ బండ్ యొక్క విస్తీర్ణాన్ని, ఎమ్మార్వో విజయ భాస్కర్ ద్వారా తెలుసు కున్నారు. ట్యాంక్ బండు అక్రమనకు గురి కాకుండా చూడాలని అన్నారు.

ముంధస్తుగా ఆడిబిడ్డలకు ఎటువంటి ఇబ్బందులు కలవకుండా చూడాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

# పెట్రోల్ బంక్ ను పరిశీలించిన జాయింట్ కలెక్టర్



ప్రజా గొంతుక ప్రతినిధి/దుమ్ముగూడెం: లక్ష్మీనగరం పంచాయతీ పరిధిలోని కన్నాపురం రెవెన్యూ గ్రామంలోని జియో పెట్రోల్ బంక్ ను భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జాయింట్ కలెక్టర్ వేణుగోపాల్ స్థానిక తహసిల్దార్ ఎం. అశోక్ కుమార్ తో కలిసి గురువారం పరిశీలించారు. పెట్రోల్ బంకు సంబంధించిన అన్ని అనుమతి పత్రాలను పరిశీలించారు. అనంతరం స్థానిక తహసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించి, కార్యాలయ రికార్డులను పరిశీలించారు. అదేవిధంగా కార్యాలయ సిబ్బందికి పలు సూచనలు, సలహాలు చేశారు. ఈ కార్యక్రమంలో గిర్దవర్ కల్లూరు వెంకటేశ్వరరావు, సర్వేయర్ నవ్య, తహసిల్దార్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ఉత్తమ హిందీ పండిత్ గా ఎంపికైన షేక్ సుభాని



(ప్రజా గొంతుక న్యూస్) సెప్టెంబర్ 19: నాగార్జున సాగర్ నియోజక వర్గం ప్రతినిధి :షేక్ షాకీర్: హాలియా

నల్గొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజక వర్గస్థాయి ఉత్తమ హిందీ పండిత్ గా ఎంపికైన హాలియా,అక్షయ హైస్కూల్ ఉపాధ్యాయుడిగా ఎంపికైన షేక్ సుభాని ని నాగార్జున సాగర్ ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి మెమోంటో ఇచ్చి,శాలువా కప్పి సన్మానించారు

## గ్రామంలో ప్రతి ఒక్కరు సహకారం అందించాలి...

ప్రత్యేక అధికారి డిప్యూటీ తాసిల్దార్ అనిల్ కుమార్

ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి :



ఓదెల మండలంలోని పెద్ద కొమిర గ్రామ సచివాలయంలో గ్రామ ప్రత్యేక అధికారి డిప్యూటీ తాసిల్దార్ అనిల్ కుమార్ ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామానికి సంబంధించిన మౌలిక వసతుల కోసం చర్చ ఫిర్యాదులు స్వీకరించారు ఈ సందర్భంగా ఈ సందర్భంగా ప్రత్యేక అధికారి డిప్యూటీ తాసిల్దార్ అనిల్ కుమార్ మాట్లాడుతూ,, గ్రామం అభివృద్ధి చెందాలంటే గ్రామంలో ప్రతి ఒక్కరి సహకారం అవసరమని గ్రామంలో ఉన్న ప్రతి ఒక్కరి ఆలోచన విధానంతో ప్రజల సమన్వయంతో గ్రామానికి ఎలాంటి వసతులు కావాలి దానిపై ఎలా ముందుకు వెళ్లాలని గ్రామంలో గ్రామ సభ నిర్వహించుకోవడం ఒక గ్రామ అభివృద్ధికి సువర్ణ అవకాశం అని తప్పకుండా గ్రామంలో ఎక్కడైతే సమస్యలు ఉన్నాయో వాటిని గుర్తించి సమస్యను పరిష్కరించేందుకు మా వంతు తప్పకుండా కృషి చేస్తామని ఈ సందర్భంగా బతుకమ్మ గ్రౌండ్ నుండి ఊరగుంట చెరువు పైనుండి చిన్న కొమిర రోడ్ వరకు తారు రోడ్డు నిర్మాణం చేయడం కోసం తీర్మానం చేయడం జరిగిందని అదేవిధంగా ఇంకా గ్రామంలో చాలా రోడ్డు నిర్మాణం కోసం తీర్మానం చేయడం జరిగిందని వాటిని కూడా నిర్మాణం చేపడతామని అదేవిధంగా గ్రామంలో డ్రైనేజీ నిర్మాణం కూడా చేస్తామని అదేవిధంగా గ్రామంలో అనేక మైనటువంటి మౌలికమైన వసతులు కల్పిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రామగిరి శ్రీకాంత్ కారోబారి పోలోజు సత్యనారాయణ. మాజీ సర్పంచులు మూల ప్రేమ్ సాగర్ రెడ్డి జక్కుల వెంకటస్వామి మాజీ ఉప సర్పంచ్ గోలి లింగారెడ్డి కొత్త రెడ్డి రాజిరెడ్డి అమ్మ ఆదర్శ కమిటీ అధ్యక్షురాలు సెనవేనా సరోజన పల్లెర్ల శ్రీలత సి ఏ పద్మలత ఈజీఎస్ ఫీల్డ్ అసిస్టెంట్ తోటపల్లి రాజకుమార్ ఆశ కార్యకర్తల తోపాటు గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మొక్కజొన్న పంటలో అడవి పందుల స్వైర విహారం

ప్రజా గొంతుక ప్రతినిధి : శాయంపేట 19/09



హనుమకొండ జిల్లా శాయంపేట మండలంలో మైలారం గ్రామ శివారులో భూతం తిరుపతి తన మూడెకరాల వ్యవసాయ భూమిలో మొక్కజొన్న పంటను వేశాడు పంట చేతికొచ్చే క్రమంలో అడవి పందులు స్వైర విహారం చేశాయి దీంతో పంట పూర్తిగా నీలమట్టం అయిపోయినది గత రెండు రోజులుగా వందలాది అడవి పందులు చేను మొత్తం విధ్వంసం చేశాయి దీంతో బాధితుడు రోధిస్తూ చేతికొచ్చే పంట పూర్తిగా నీలమట్టం అయిపోయిందని అధికారులు విచారణ జరిపి ప్రభుత్వం తరపున న్యాయం చేయాలని వేడుకుంటున్నాడు.

## గణేష్ మహారాజుని దర్శించుకున్న హాలియా మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ సలహాదారులు

(ప్రజా గొంతుక న్యూస్) సెప్టెంబర్19నాగార్జున సాగర్ నియోజక వర్గం ప్రతినిధి:షేక్ షాకీర్ :



నల్లగొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజక వర్గం అనుముల గ్రామంలోని శ్రీ సీతారామాలయం వద్ద నున్న గణేష్ మహారాజుని దర్శించుకున్న హాలియా మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ సలహాదారులు పిల్లి ఆంజనేయులు , 8వ వార్డు కౌన్సిలర్ దేపావత్ ప్రసాద్ నాయక్ , తొమ్మిదో వార్డు కౌన్సిలర్ సలహాదారులు తక్కెళ్ళపల్లి సైదులు , అనుముల మండల కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు ఎడవల్లి రంజిత్ ఇట్టి కార్యక్రమంలో చిట్టిపోలు శ్రీధర్ కేశబోయిన దుర్గారావు మరియు 7 వ వార్డు ప్రజలు పాల్గొన్నారు

# వీఆర్ఏలను ఆదుకోవాలని పలువురు ఎమ్మెల్యేలకు వినతిపత్రం

ప్రజా గొంతుక/ఆలేరు నియోజకవర్గం ప్రతినిధి/ మోత్కూర్

చాలీచాలని జీతాలతో విధులు నిర్వహించిన వీఆర్ఏల కుటుంబాలను ఆదుకోవాలని కోరారు. గురువారం పలు కార్యక్రమాల్లో పాల్గొనడానికి మోత్కూర్ ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్ కు 55 సంవత్సరాలు దాటి 61 సంవత్సరంలోపు ఉన్న వీఆర్ఏల ఉద్యోగ స్థానాల్లో వారి కుటుంబ వారసులకు అవకాశాలు కల్పించాలని వినతిపత్రం అందజేశారు. గత ప్రభుత్వం వీఆర్ఏల సర్దుబాటు కోసం తెచ్చిన 81,85,98 జీవోలను రద్దు చేసి వాటి స్థానంలో కొత్త జీవోలు జారీ చేసి ఉద్యోగ భద్రత కల్పించాలని అలాగే వీఆర్ఏలకు గుర్తింపు కార్డు జారీ చేయాలని ఇప్పటివరకు నిలిపివేసిన వారి స్థానాల్లో వారి వారసులకు ఉద్యోగాలు కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మోత్కూరు, అడ్డగోడూరు, గుండాల మండలాల వీఆర్ఏలు గొల్ల సాయిలు, దొంతర బోయిన వెంకటయ్య, మేకల యాదగిరి, బత్తిని వెంకటేష్ తదితర వీఆర్ఏలు పాల్గొన్నారు



## డాక్టర్ కే ధర్మారెడ్డిమృతి పట్లతీవ్రదిగ్భ్రాంతి,వ్యక్తం చేసిన...



ప్రముఖ అడ్వకేట్,మాజీ సర్పంచ్,బి.వినోద్,కుమార్.
ప్రజా గొంతుక న్యూస్ జిల్లా న్యూస్ రిపోర్టర్ జోగులాంబ గద్వాల.

అసోసియేట్,డైరెక్టర్,ఆఫ్,రీసెర్చ్,గా,ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా కార్యాలయంలోపనిచేసేక్రమంలోవడ్డేపల్లిమరియుఇటిక్యాలగ్రామాలైనరామాపురం,కోవెలదిన్నె, చాగాపురంతదితర గ్రామాల్లోప్రతిసంవత్సరం (300) వందలమంది రైతులకుమొరాకోఇండియా ప్రాజెక్టు కింద పప్పు శనగ విత్తనం క్రిమిసంహారక మందు ఒక ఎకరానికి ఇచ్చి(3) సంవత్సరాలు రైతులకు అభ్యుదయరైతు,ప్రముఖన్యాయవాది,రామాపురం గ్రామాజీసర్పంచ్ బి వినోద్ కుమార్ నేతృత్వం లోసేవచేసి,ఎంతో విశిష్టసేవలుఅందజేశారు.తర్వాతఆయనఅగ్రికల్చర్ యూనివర్సిటీ రాష్ట్ర స్థాయి అధికారిగా రిటైర్ అయ్యారు.గురువారం ఉదయం తీవ్రమైన గుండెపోటు తో ఆయన హైదరాబాద్ లోనితనసొంతఇంటిలోమరణించారు.ఆయనమరణంరైతులోకానికి,నాకువ్యక్తిగతంగా తీరనిలోటనిప్రముఖ న్యాయవాది వినోద్ కుమార్,తీవ్రసంతాపాన్నివ్యక్తంచేస్తూ,శ్రద్ధాంజలి ఘటించారు.

## వినాయక నిమజ్జనాన్ని ప్రశాంతంగా నిర్వహించిన పోలీసు యంత్రాంగానికి ప్రత్యేక కృతజ్ఞతలు.

శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, సెప్టెంబర్ 19 :



మెదక్ జిల్లా.వారం రోజులుగా కంటి మీద కునుకు లేకుండా గణేష్ బందోబస్తు లో పాల్గొన్న రాష్ట్ర పోలీసు, జిల్లా పోలీసు, మండల్ పోలీసు సిబ్బందికి అభినందనలురాష్ట్ర వ్యాప్తంగా అన్ని ప్రాంతాలలో ప్రశాంతంగా సాగిన వినాయక విగ్రహాల నిమజ్జనంవరుస నిమజ్జనాలతో వారం రోజులుగా కంటి మీద కునుకు లేని రాష్ట్ర పోలీసులుఎలాంటి అవాంచనీయ సంఘటనలు లేకుండా నిమజ్జన ప్రక్రియ పూర్తిక్షేత్ర స్థాయిలో కష్టపడి విధులు నిర్వర్తించిన సిబ్బందికి అభినందించినలుగణేష్ విగ్రహ ప్రతిష్ఠాపన, నిమజ్జనం మరియు మిలాద్ ఉన్ నబీ పండుగల నిర్వాహణకు సహకరించిన ప్రతీ ఒక్కరికి కృతజ్ఞతలు స్టేట్ మీడియా సెక్రెటరీ సీనియర్ జర్నలిస్టు సి.హెచ్ విజయ్ కుమార్

ఈనెల 7వ తేదీన ప్రారంభమైన గణేష్ నవరాత్రి ఉత్సవాలు రాష్ట్రంలో ప్రశాంతంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా వివిధ శాఖలు అయన విద్యుత్, మున్సిపల్, రెవిన్యూ శాఖలను సమన్వయం చేసుకుంటూ సమిష్టి కృషితో నిమజ్జనాన్ని ప్రక్రియ పూర్తి చేయడం జరిగింది. ముఖ్య అతిథిగా విచ్చేసిన మెదక్ జిల్లా కేంద్రంలో డీ.జే.ఎఫ్ స్టేట్ మీడియా సెక్రెటరీ సీనియర్ జర్నలిస్టు సి.హెచ్ విజయ్ కుమార్ ఈ సందర్భంగా చిన్న పెద్ద తేడా లేకుండా డీ.జే ఆటపాటలతో అంగరంగ వైభవంగా చాలా చక్కగా జరుపుకున్నారు. గడిచిన 12 రోజులుగా రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న పోలీస్ అధికారులు, క్షేత్రస్థాయిలో పనిచేసే సిబ్బంది యొక్క కృషి వల్లనే గణేష్ ఉత్సవాలను విజయవంతంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నిర్వహించుకున్నామని దీనికి కృషి చేసిన పోలీస్ అధికారులను, సిబ్బందిని అభినందించారు. రాష్ట్ర, జిల్లా,మండల్ పరిధిలో గణేష్ విగ్రహ ప్రతిష్టాపన నవరాత్రి ఉత్సవాలు మరియు మిలాద్ ఉన్ నబీ పండుగ ఉత్సవాలు శాంతియుత వాతావరణంలో ప్రజలందరూ జరుపుకోవడం జరిగిందని ప్రతిష్ఠాపన అనంతరం భక్తులందరూ సాంప్రదాయం ప్రకారం 9 మరియు 11 రోజుల పాటు మండపాలలో భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించి తదుపరి నిమజ్జనం చేయడం జరిగింది. గణేష్ ఉత్సవాలు జరుగుతున్న సమయంలోనే తేది: 16-9-2024 నా మహ్మద్ ప్రవక్త జన్మదినం సందర్భంగా ఉత్సవ వేడుకల ర్యాలీలు కూడా నిర్వహించడం జరిగింది. దీనికి అన్ని మతాల ప్రజలు స్వచ్చందంగా సహకరించుకొని జయప్రదం చేయడం జరిగింది. నిమజ్జనం కోసం ప్రత్యేకంగా బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగింది. ఇట్టి అన్ని వేడుకలు ప్రశాంత వాతావరణంలో గణేష్ విగ్రహాల ప్రతీష్టాపన నిమజ్జనం మరియు మిలాద్ ఉన్ నబీ వేడుకలు అన్నింటికి గణేష్ మండలి లు మజీద్ కమిటీలు, విగ్రహ గణేష్ కమిటీలు మరియు అన్ని మతాల ప్రజలు, ప్రతీ ఒక్కరు పోలీస్ శాఖకు సహకరించడం జరిగింది. అదే విధంగా వివిధ శాఖల అధికారులు / సిబ్బంది ప్రత్యేకంగా రెవెన్యూ శాఖ గ్రామ పంచాయతి. మున్సిపాలటి, అబ్కారీ శాఖ ఫైర్ సర్వీస్ మరియు ఎన్.సి.సి మరియు గజ ఈతగాళ్లు అందరూ వారి సేవలను అందించడం జరిగింది.అలాగే పత్రిక ప్రతినిధులు ఎలక్ట్రానిక్ మీడియా / ప్రింట్ మీడియా సిబ్బంది అందరూ కూడా సహకరించడం జరిగింది. ఈ శుభ సందర్భంలో ప్రతీ ఒక్కరికి కృతజ్ఞతలు మరియు అభినందనలు తెలియజేశారు. అలాగే రాబోయే పండుగలను కూడా అన్ని మతాలవారు పరస్పరం సహకరించుకుంటూ జరుపుకోవాలని కోరారు.

## తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి రెడ్డి సంఘం తెలంగాణ వినతి పత్రం

### ప్రజా గొంతుక/ హైదరాబాద్



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి రెడ్డి సంఘం తెలంగాణ నాయకులు వినతి పత్రం అందజేశారు. రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు విషయంలో పలు కీలక సూచనలు వివరిస్తూ ప్రభుత్వ ప్రధాన సలహాదారు వేం నరేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కుందూరు జానారెడ్డి, శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, మంత్రి పొన్నం ప్రభాకర్ కు, వినతి పత్రం అందజేశారు. అనేక సంవత్సరాల నిరుపేద రెడ్ల పోరాటాలను, నిరుపేద రెడ్డి విద్యార్థులకు అగ్రకులం పేరుతో ఉపాధి అవకాశాలలో ఎలాంటి ప్రభుత్వ సహాయం లేకపోవడం వలన, వాటి ఫలాలు పొందలేకపోతున్నారన్న విషయం మీకు విదితమే అని అన్నారు.





## పార్టీ వ్యతిరేకులను సస్పెండ్ చేయాలి...

డిసిసి అధ్యక్షుడికి మద్దతుగా... నిలిచిన మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు



### ప్రజా గొంతుక /బచ్చన్నపేట మండలం

కాంగ్రెస్పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్న వారిని, వ్యతిరేకంగా పనిచేస్తున్న వారిని వెంటనే అధిష్టానం సస్పెండ్ చేయాలనిబచన్నపేట మండల అధ్యక్షులు నూకల బాల్ రెడ్డి అన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూసెప్టెంబర్ 17న కలెక్టర్ ఆఫీస్ ఆవరణంలో జరిగిన ప్రజా పాలన దినోత్సవసభలో డిసిసి అధ్యక్షులు, నియోజకవర్గ ఇంచార్జి కొమ్మూరి ప్రతాపరెడ్డి ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పిలిస్తే వేదికపై వెళ్లి కూర్చొని కార్యక్రమం లో భాగంగా తెలంగాణ రాష్ట్ర గీతం ఆలపించిన సమయం లో బీర్ల ఐలన్న , కొమ్మూరి ప్రతాప్ రెడ్డి తో పాటు మాంసంపల్లి లింగాజి ఉన్నారు . ప్రభుత్వ విప్ ప్రభుత్వం చేస్తున్న మంచి పనులను ప్రజలకు వివరిస్తూ ప్రసంగం చేస్తున్న సమయంలో సభ సజావుగా సాగుతుందని కుట్ర పన్ని కొమ్మూరి ప్రతాపరెడ్డి సభా వేదికపై ఏ ప్రోటోకాల్ ప్రకారం కూర్చున్నారని కాంగ్రెస్ అసమ్మతి నేతలు అయినటువంటి ఎర్రమల్ల సుధాకర్, మాసంపల్లి లింగాజీ కలిసి నానా రభస చేసి ప్రజాపాలన దినోత్సవాన్ని సజావుగా జరగకుండా చేయాలనే ఉద్దేశంతోనే సభా ప్రాంగణంలోకి వచ్చి గొడవ చేస్తుండడం తో స్వయంగా స్టేజ్ పై నుండి కొమ్మూరి ప్రతాపరెడ్డి వచ్చి తన అనుచరులను అందరినీ సముదాయించి ప్రభుత్వ ప్రజా పాలన దినోత్సవం సజావుగా సాగే విధంగా చూడాలని ఎలాంటి గొడవలు చేయకూడదని వారికి నచ్చజెప్పి వెళ్లి ప్రజల మధ్యలో కూర్చొని ప్రభుత్వ కార్యక్రమాన్ని సజావుగా జరగడంలో ముఖ్య భూమిక పోషించారు.కాంగ్రెస్ పార్టీ అసమ్మతి నేతలైన లింగాజి, ఎర్రమళ్ళ సుధాకర్, గత శాసనసభ ఎన్నికల నుండి కాంగ్రెస్ పార్టీలోనే ఉంటూ బిఆర్ఎస్ పార్టీకి తొత్తులుగా మారి ఇక్కడి సమాచారాన్ని అంతటిని వారికి చేరవేస్తూ, గత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఓడిపోవడానికి ప్రధాన కారకులై కాంగ్రెస్ పార్టీని విచ్ఛిన్నం చేయడానికి కంకణం కట్టుకున్న విధంగా పార్టీని అప్రతిష్ట పాలు చేస్తూన్నారు. ఇలాంటి వారు కాంగ్రెస్ పార్టీ లో ఉండడం ఎప్పటికైనా హానికరం, జనగామ నియోజకవర్గం లో కాంగ్రెస్ పార్టీ వీరి వలన చాలా నష్టపోతుంది. పార్టీ వ్యతిరేకులైనటువంటి వారిని వెంటనే సస్పెండ్ చేయాలి అన్నారు. ఈ కార్యక్రమంలో కిసాన్ సెల్ రాష్ట్ర కోఆర్డినేటర్ నిడిగొండ శ్రీనివాస్, మహిళా కాంగ్రెస్ విభాగం మండల అధ్యక్షురాలు భాగ్యలక్ష్మి,జిల్లెల్ల దయాకర్ రెడ్డి, నీల రమేష్, ఎస్సీ సెల్ అధ్యక్షులు మహేందర్, ఓబిసి సెల్ వైస్ ప్రెసిడెంట్ చెరుకూరి శ్రీనివాస్, జ్యోతి భాస్కర్, అక్కిరెడ్డి శ్రీధర్, చల్లా రమేష్ రెడ్డి, ఆముదల మల్లారెడ్డి ,జంగిలి స్వామి ,యూత్ కాంగ్రెస్ మండల నాయకులు ఎద్దు హరీష్, మధుసూదన్ రెడ్డి, కనకయ్య, బాల్నే రాజేష్,జార్జి,రాజేష్, మూల రాజిరెడ్డి, వడేకోల్ శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## తహసిల్దార్ ను సన్మానించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

### ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం



జనగామ జిల్లా, బచ్చన్నపేట మండల తహసిల్దార్ గా బాధ్యతలు స్వీకరించిన మైపాల్ రెడ్డిని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నూకల బాల్రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకు లు పాల్గొని శాలువాతో నూతన తహసిల్దార్ ను సన్మానించారు. అనంతరం శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎలాంటి పక్షపాతం లేకుండా మండల ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని కోరారు .ఈ సందర్భంగా అల్వాల ఎల్లయ్య, చెరుకూరి శ్రీనివాస్, ఆముదల మల్లారెడ్డి, చల్ల రమేష్ రెడ్డి ,అకిరెడ్డి శ్రీధర్, జంగిలి స్వామి, నీల రమేష్, నల్ల మహేందర్, జ్యోతి భాస్కర్, ఎద్దు హరీష్ ,దేవరకొండ రమేష్, ఆగయ్య, రాజేష్ కన్నా, చెవుల రాజేశం, భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## తహసిల్దార్ ను కలిసిన బిజెపి నాయకులు

### ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం



బచన్నపేట మండల కేంద్రం లో తహసిల్దార్ గా నూతన బాధ్యతలను చేపట్టిన మహిపాల్ రెడ్డిని బిజెపి పార్టీ జిల్లా అధికార ప్రతినిధి సద్ది సోమిరెడ్డి తో కలిసి మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు గీస సందీప్, బీజేవైఎం మండల అధ్యక్షుడు బంగారు మహేష్, జిల్లా సోషల్ మీడియా కో కన్వీనర్ గద్ద రాజు తదితరులు పాల్గొన్నారు.